# విద్యార్థి వెలుగు

Volume III - Issue IX

September 2020

# FIRST LOVE

## Rekindle it



కవర్ స్టోరీ - 4

## తొలి ప్రేమ

అతిథి సంపాదకీయం

# కనుమరుగవుతున్న మొదటి ప్రేమ




కరోనా, కరోనా! చిన్న పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు అందరిని పట్టిపీడిస్తున్న భూతం. పలుకరిస్తే వస్తుందేమోనన్న సంశయం. వస్తే ఎలా అనే ఆందోళన ఎందరినో వేధిస్తుంది. 'భయంకరమైన అంటువ్యాధి' అనే భయం ఒకవైపు. మానవత్వాన్ని మంటగలిపే ప్రేమరాహిత్యం మరోవైపు. బంధువులు, కొలీగ్స్, పిల్లలు, విశ్వాసులు, తోబుట్టువులు, భార్యభర్తలు – ఇలా అనేక సంబంధాలలో ప్రేమ రాహిత్యం చూస్తున్నాం.

ఈ లోక ప్రేమ పుట్టడానికి సెకనులో ఐదవ వంతు చాలట. స్మార్ట్ ఫోన్స్, ల్యాప్‌టాప్, ట్యాబ్, ఇంటర్నెట్ ఉపయోగిస్తూ ఆన్‌లైన్‌నే లోకంగా గడిపేస్తున్నారు. అందుకే విద్యార్థుల్లో ఆన్‌లైన్ డేటింగ్‌లు, ఫేస్‌బుక్ రిలేషన్‌షిప్స్ ఎక్కువతున్నాయి. ఎంత తర్వగా ప్రేమలో పడుతున్నారో అంతే త్వరగా బ్రేకప్ అవుతున్నారు. అంతేకాదు ప్రేమించమని వేధించేవారు లేకపోలేదు.

దేవుడు ప్రేమా స్వరూపి. ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనం ప్రేమించగలుగుతున్నాం. "ఈ లోకమునైనను, లోకంలో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి" అన్న దైవాజ్ఞను మీరి మనం లోకమును ప్రేమించిన యెడల తండ్రి ప్రేమ మనలో ఉండదు. ఈ లోక ప్రేమ అంతా నటన అని గుర్తెరుగుదాం. క్రీస్తును ఎరిగిన మొదటి దినాల్లో నీ చూపులో, నీ మాటలో, నీ ప్రవర్తనలో కనిపించిన దేవుని ప్రేమ కరిగిపోయి కనుమరుగైపోతుందా? నిష్కల్మషమైన భక్తి కలిగి మాటతో కాక క్రియతో ప్రేమించాలి. అక్కరలో ఉన్న విద్యార్థులను, గ్రాడ్యుయేట్లను పట్టించుకోకుండా కేవలం మాటలలో ప్రేమ చూపించి, సమయం, డబ్బును ఖర్చు చేయడానికి ఇష్టపడని విశ్వాసులు దేవుని ఎదుట ఎలా తలెత్తుకుంటారు? దేవుని త్రికరణ శుద్ధితో ప్రేమిస్తే ఆయన తన స్వరూపంలో సృజించిన వారిని కూడా ప్రేమిస్తాం. ఆ ప్రేమ పరిచర్యకు ఊపిరై అంతులేని ప్రేరణనిస్తూ పరిచర్య ఫలానికి పునాది అవుతుంది.

ఫ్రెండ్స్, లోకపు పోకడలు, విలువలు శాశ్వతం కాదు. ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. కాని దేవుని ప్రేమ మారనిది.

మన సీనియర్స్ మన యెడల ప్రేమ చూపి ఎలాగు ప్రేమలో అభివృద్ధి పొంది వర్ధిల్లుచున్నారో అలాగే మనం ఒకరియెడల ఒకరం ప్రేమలో అభివృద్ధి పొంది వర్ధిల్లునట్లు ప్రభువు దయచేయును గాక!

విద్యార్థి పరిచర్యలో పాలిభాగస్తులమైన మనం సేవా పొలంలోని విద్యార్థుల ధోరణులను వాటి వెనుక దాగి ఉన్న వారి అవసరాలను, వారి మనస్సును ప్రేమతో గమనిద్దాం, గ్రహిద్దాం. వారిని విమర్శించకుండా క్రీస్తు ప్రేమతో ప్రేమిద్దాం, ప్రార్థిద్దాం, క్రీస్తు కొరకు ప్రేమతో గెలుచుకుందాం.

– యం. ఓబులపతి
బిహెచ్ఇయల్ జోన్

**SEPTEMBER 2020**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక

| | |
|---|---|
| ఆసక్తికి, ప్రేమకు కరువొచ్చింది | 4 |
| The doctrine of the Holy Spirit | 8 |
| My Story | 11 |
| నీడన పూసే పూలు | 18 |
| యెహోవాయే స్వాస్థ్యముగా కలిగిన గోత్రానికి కర్త | 20 |
| Marriage-Keeping the love alive | 22 |
| ఆదర్శ మహిళ ఎలోయిస్ స్టెరెట్ మన మార్గదర్శి | 26 |
| నేరేడుచర్ల -పురోగమించేనేల | 29 |
| Specialized Ministries | 30 |
| యుఇయస్ఐ-టియస్ బడ్జెట్ | 34 |

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 7386598974/ 8074042465.


**Note:** This account is only for VV & Literature purchases

Themes for

**Oct'20 : Revisiting Great commission**
**Nov'20 : Hangouts** (Student corner of belivers)

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**









# ఆసక్తికి, ప్రేమకు కరువొచ్చింది

మనకు దేవునితో ఉండే సంబంధం మన నిబద్ధత మీద ఆధారపడి ఉంటుంది. ఆ నిబద్ధత మన ఆసక్తికి అనులోమానుపాతంలో ఉంటుంది. అంటే మనలో ఆసక్తి పెరిగే కొద్ది నిబద్ధత కూడా పెరుగుతుందని అర్థం.

రోమా 10:1-3 వచనం వరకు చదివితే "... వారు దేవుని యందు ఆసక్తి గలవారని... వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాదు" అని పౌలు చెప్పిన మాటలను మనం జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. కాబట్టి ఆసక్తికి జ్ఞానం తోడవ్వకపోతే విశ్వాస జీవితం గందరగోళానికి గురవుతుంది.

సమకాలీన భారత దేశ పరిస్థితులు గమనిస్తున్నప్పుడు ఈ విషయం మనకు బాగా అర్థమవుతుంది. దేవుని పట్ల తీవ్రమైన ఆసక్తి ఉంది. కానీ అది జ్ఞానయుక్తమైంది కాదు. తద్వారా మత తీవ్రవాదం రానూరానూ పెరిగి పోతుంది. ఏ టివి డిబేటయినా, ఏలాంటి ఆర్టికల్స్ అయినా చూడండి. ఆసక్తి అమితంగా ఉంటుంది. ఏం చేస్తున్నాం అనే ఆలోచన కరువవుతోంది. యూదామతంలో ప్రధాన తెగలైన పరిసయ్యులు, సద్దూకయ్యులు, జెలోతేలు ఉండేవారు. వీరయినా అంతే. ఆసక్తి ఎక్కువ, ఆలోచన తక్కువ.

కాబట్టి జ్ఞానానుసారమైన ఆసక్తి, జ్ఞానానుసారం కాని ఆసక్తి అని రెండు రకాల ఉత్సాహం విశ్వాసుల్లో ఉంటుంది. రోమా 10:3 లో చూస్తే మన ఆసక్తికి జ్ఞానాన్ని లేదా విజ్ఞానాన్ని తోడు చేసుకోకపోతే మనం స్వనీతి పెంచుకునే వారమవుతాం. స్వనీతి అనేది అతిభయంకరమైన వైరస్. దాని బారిన పడి భ్రష్టులై పోయిన వారు లెక్కలేనంత మంది. స్వనీతి అనేది ఒక మాటలో చెప్పాలంటే 'బాహ్యలక్షణాలు లేని వైరస్' అది లోపలి నుంచి పని చేస్తుంది. ఆసక్తిని జ్ఞానంతో మిళితం చేయడానికి మనకివి కావాలి.

1. దేవుని పట్ల సరైన భావన 2. దేవుని పట్ల సరైన ప్రేమ

## 1. దేవుని పట్ల సరైన భావన

దేవుని గూర్చి తెలుసుకోవాలంటే మన సొంత సామర్థ్యంతో అది సాధ్యం కాదు. దేవుడు మానవాళికి తన్ను తాను బయలుపరచుకున్నాడు. ఆయనంతట ఆయనే మనకు తన గురించి తెలుపకపోతే మనమెన్నటికీ దేవుని అర్థం చేసుకోలేక పోయేవారం.

మన ఆసక్తి జ్ఞానయుక్తమవడానికి దేవుడు తన్ను తాను వాక్యరూపంలో మనకు బయలుపరచుకున్నాడు. ఒక వాక్యం మాత్రమే మన మనోనేత్రములను వెలిగించ శక్తి గలదు.

బైబిల్ చదవడం, క్రమబద్ధంగా, కాలానుక్రమంగా, విశదంగా చదవాలి. అర్థరహితమైన చదువు ఒక అలవాటుగా అయితే మారగలదేమో గానీ మన అజ్ఞానాన్ని రూపుమాపలేదు. వ్యక్తిగత బైబిల్ అధ్యయనం మన లైఫ్ స్టైల్‌గా మారాలి. ఒకప్పుడు బైబిల్ అధ్యయనానికి డిక్షనరీ లేదు, కామెంటరీ లేదు అనే సాకులు చెప్పే వీలుండేది. ఈ డిజిటల్ ఉచిత సేవాయుగంలో అలాంటి సాకులకు తావేలేదు. ప్రతిదీ దేవుడూ మన అరచేతిలో ఉంచాడు. దేవుని వాక్యం సంబంధించి ఎంత జ్ఞానాన్నైనా సంపాదించు కోవడానికి ప్రతి విలువైన సమాచారాన్ని దేవుడు మనకందుబాటులోనికి తెచ్చాడు. యుఇయస్ఐ పది




ప్రాథమిక క్రైస్తవ సిద్ధాంతాలను నమ్ముతుంది. ఆ సిద్ధాంతాలలో ఉన్న క్రైస్తవ విశ్వాసాలను మన భక్తి విశ్వాసాల పునాదులుగా ఏర్పరచుకోవాలి. అవి మనలో పేరుకుపోయిన మేధోపరమైన బద్ధకాన్ని పటాపంచలుచేస్తాయి. సరైన క్రైస్తవ దృక్పథాన్ని ఏర్పరుస్తాయి. మన జీవిత నావను సరైన దిశలో తీసుకెళతాయి.

క్రైస్తవ గీతాలు మనకు ఆహ్లాదం, ఆనందాన్నివ్వడమే కాదు, వాటి అర్థాన్ని గ్రహిస్తే మనలను చైతన్యవంతులను గాను, క్రైస్తవ వేదాంతాన్ని చాలా సులభంగా అర్థం చేసుకోడానికి దోహదం చేస్తాయి. క్రైస్తవ కీర్తనలు క్రైస్తవునికి అవసరమయ్యే ప్రతి కోణాన్ని స్పృశిస్తాయి. మనకుండే చెడ్డ అలవాటు సంగీతాన్ని మాత్రమే ఆస్వాదిస్తాం. అర్థాన్ని గ్రహించం. పాటలో గానీ, కీర్తనలలో గానీ సంగీతం దాని భావాన్ని ఆస్వాదించడానికి తోడ్పడేది మాత్రమే.

సరైన దృక్పథం కలిగి అర్థాన్ని గ్రహించినప్పుడే దేవుని పట్ల సరైన భావన కలుగుతుందనడంలో సందేహం లేదు.

## 2. దేవుని పట్ల సరైన ప్రేమ

ఎవరిని ఎలా వాడేసుకోవాలా అని ఆలోచింపజేసే సమకాలీన జ్ఞానానికి, తెలివితేటలకు దేవుని యెడల ప్రేమ అనే మాట హాస్యాస్పదంగా ఉండొచ్చు కానీ

## “అంతరంగలోని ప్రేమను బాహ్యంగా చూపాలి”



అది లేకపోతే మన పాట్లన్నీ ఒకడు గాలికి ప్రయాసపడినట్లే అని ఒక జ్ఞాన సంపన్నుడు వాపోయాడు.

మరి మన తరం కృషిచేస్తేనే తర్వాతి తరం కూడా దేవుని తెలుసుకోడానికి వీలవుతుంది. అందుకే మన ఆసక్తి జ్ఞానానుసారంగా ఉండాలి. నేనో మ్యాగజైన్‌లో నేటి యువతరం గురించిన సర్వే చదివినప్పుడు చాలా బాధేసింది, ముందు తరంలోని వారికున్న స్పిరిట్ మనలో ఎందుకు ఉండడం లేదని. నేటి క్రైస్తవుల్లో

- 10% మంది అసలు కనపడరు
- 20% ప్రార్థించరు
- 25% బైబిల్ చదవరు
- 30% ఆరాధనకు క్రమంగా వెళ్ళరు
- 40% కానుకలివ్వరు
- 50% సండేస్కూల్‌కి వెళ్ళినవారు కాదు
- 80% ప్రార్థనా సమావేశాలకు వెళ్ళరు
- 90% కుటుంబ ప్రార్థనలేదు
- 95% క్రీస్తు కొరకు ఒక్క ఆత్మను కూడా గెలవలేదు
- 100% పరలోకం వెళ్ళాలనే ఆశ ఉంది

“ఎప్పుడైతే నా హృదయాన్ని ప్రజల కొరకు మూసుకుంటానో అప్పుడే నా హృదయాన్ని దేవుని కొరకు మూసుకుంటాను” – కేరీ న్యూహోఫ్.

మనలో దేవుని పట్ల ఎంత ప్రేమ ఉందో మనం యితరులను ప్రేమించడం అనగా క్రీస్తు ప్రేమతో ప్రేమించడంపై ఆధారపడి ఉంటుంది.

“అంతరంగలోని ప్రేమను బాహ్యంగా చూపాలి.” ప్రేమకు కరువొచ్చింది. ప్రేమను చూపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

ఒకతను దేవుని అడిగాడట, “దేవా మీ ప్రేమకి, మా ప్రేమకి తేడా ఏంటి?” అని. దేవుడు ఆకాశంలో పక్షిని చూపి అది నా ప్రేమ, పంజరంలో పక్షిని చూపి యిది మీ ప్రేమ అన్నాడట.

చివరిగా ఒక్కమాట. మన ఆసక్తి ఖచ్చితంగా జ్ఞాన యుక్తమైనదై ఉండాలని బైబిల్ నొక్కివక్కాణిస్తుంది. అది దేవుని పట్ల సరైన భావన, సరైన ప్రేమ ద్వారానే సాధ్యం.

– జేసన్ బత్తుల

★★★★★★★


# గుండెకు వైరస్ సోకితే...

పాడైన రాతిగుండెను
పరమవైద్యుడు సంధించడంతో
జరిగిందొక మహత్తర పరివర్తనం.
మరి బాగైన అదే గుండెకు
మళ్ళీ వైరస్ సోకితే...

అంతరంగంలో తెలియని గందరగోళం.
పదిలంగా దాచుకున్న ప్రథమస్థానం
గుండెచెదిరేలా శిథిలమైపోతుంటుంది.
మొదటిప్రేమ నడిచినట్టే నడిచి
అదృశ్యమైపోతుంది.
లోకరీతి మానవప్రేమ
ఊహించని రీతిగా కొనసాగిపోతుంది.

మంచి ఫలాలు కాయాల్సిన గుండెపొలం
స్వలాభ విత్తనాలను నాటుకుంటుంది.
గురివైపే పరిగెత్తాల్సిన హృదయం
ఇతరులు గుర్తించే దిశగా
గురితప్పి తిరుగుతుంటుంది.
వివేకంతో వికసించాల్సిన నాయకత్వం
అభద్రతాభావంతో కుచించుకుపోతుంది.


హృదయం...
శోధకుని ఎత్తులకు దగ్గరైందో
హృదయపరిశోధకునికి దూరమైందో
అర్థమయ్యేలోపు
పచ్చనిచెట్టులాంటి మొదటిప్రేమ
ఎండిన మోడులా బోసిపోతుంది.
ప్రేమపునాదులపై నిర్మించుకున్న
ఆధ్యాత్మిక సౌధం
సున్నం కొట్టిన సమాధిని తలపిస్తుంది.



ఎక్కడున్నావు దైవమా...
అంటూ తలంచినప్పుడు
ఇదిగో... నువ్వు విడిచిన చోటనే
అంటూ మెల్లనిస్వరం
హృదయాన్ని ఆర్ధ్రంగా తాకుతుంది.

క్రీస్తును ప్రభువుగా
తిరిగి ప్రతిష్ఠించగానే
హృదయంలో మొలిచిన విషబీజాలు
దగ్ధమైపోతాయి.
ఎండిన గుండె గోడలు
ఆత్మీయ వర్షంతో తడుస్తాయి.
మోడైన మొదటిప్రేమ
తిరిగి పచ్చని చెట్టులా చిగురిస్తుంది.

**– ఎస్. ఈశ్వర్,**
మెహదీపట్నం.



## THE DOCTRINE OF

# THE HOLY SPIRIT

It is important for every believer to have knowledge of the doctrine of the Holy Spirit. It is among the essential Christian doctrines. Inspite of being one of the most important Doctrine, it is also one of the most misunderstood and wrongly taught doctrine in the Church and this is pathetic. The major problem for disunity and divisions in church is the lack of proper understanding of Holy Spirit who is the source of unity in the Church. Therefore, it is inevitable to know the doctrine of the Holy Spirit.



author of the Holy scriptures. He helps us to understand the Scriptures and also to grow into the likeness of Christ.

The study of the Holy Spirit is called Pneumatology. Holy Spirit or Holy Ghost is the third person of the Trinity. The Triune God manifested or God the Father, God the Son and God the Holy Spirit; each entity itself being God.

Due to Christianity's historical relationship with Judaism, theologians often identify the Holy Spirit with the "Ruach Hakodesh", The Ruach Eohim (Spirit of God), The Ruach YHWH (Spirit of Yahweh) and Ruach Hakodwsh (Holy Spirit).

The Holy Spirit is referred to as "the Lord, the Giver of Life" in the Nicene Creed.

The participation of the Holy Spirit in the Tripartite nature of conversion is apparent in Jesus Christ final commission (Mat 28:19). The First century Christians have also called upon God with the "Trinitarian formula" in prayer, absolution and benediction. In the book of the Acts, the arrival of the Holy Spirit happens 50 days after the resurrection of the Christ is celebrated in Christendom with the feast of Pentecost.

Names and symbols given to Him can be seen impersonal and the word for "Spirit" is neuter in Greek (Jn 3:5-8; 20:22; 2:20; Acts 2:1-4). (Pneuma, means "wind") in the KJV Bible, the Neutor pronoun "Itself " was used (Rom 8:16). These ideas lead us into confusion but if He (Holy Spirit) is seen in many scriptures to be personal and co-equal with God (Jn 14:16; 16:7; 15:26).

## As a person

1. Jesus introduced Holy Spirit as a person (Jn 14:16; 15:26; 16:7-14).

2. Holy Spirit has characteristics of a person.

- Intelligence (I Cor 2:10)
- Will (Acts 16:7; I Cor 12:11)
- Feelings (Eph 4:30)
- Affections (Isa 63:10)

3. Holy Spirit does the work of a person

- Teaches (Jn 14:26)
- Searches (I Cor 2:10)
- Guides (Rom 8:14)
- Intercedes (Rom 8:26)
- Convicts (Jn16:8)

4. Other references

Rev 2:7, Acts 13:2; 16:6-7; 20:28; 5:3-4; Eph 4:30; Heb 10:29; Mt 12:31-32.

## The Deity of the Holy Spirit

- Holy Spirit is the third person of Trinity (Jn 14:18).
- Holy Spirit is not created but proceeds from the Father and the Son (Jn 14:16).
- Omnipresence (Ps 139:7-12)
- Omniscience (I Cor 2:10-11)
- Omnipotence (Zec 4:6)
- Eternal (Heb 9:14)
- Truth (Rom 8:11)
- Other references (Acts 5:4; 2 Cor 3:18; Lk1:35)

## Work of the Holy Spirit

In the Old Testament the power of the Holy Spirit was demonstrated.

- Function of the Holy Spirit is external and conditional.
- He empowered individuals (Ex 31:3-5; Jud 14:6,19).
- His presence in individuals is only conditional (Jud 16:20; Ps 51:11).

In New Testament He was demonstrated as a person.

- Function of the Holy Spirit is internal and unconditional (Jn 14:16,17).
- He indwells all believers (I Cor 3:16,17).
- We are sealed by Him till the day of redemption (Eph 4:13; Rom 8:11).

### In unbelievers life

- Holy Spirit investigates the man's heart and convicts man of his sin (Jn16:8).
- He opens the inside eye (II Cor 4:4).
- He helps the person to be born again (II Cor 5:17).
- He seals the person when he is born again (Eph 1:13).

Sealing with the Holy Spirit gives us the ownership, authority and security of God over our life.

### In believers life

- He assures our salvation (Rom 8:16,17).
- He intercedes for us (Rom 8:26)
- He sanctifies us (Rom 8:13)
- He guides us (Jn 16:13)
- He empowers us (Acts 1:8)
- He indwells us (Jn 14:16,17)
- He gives spiritual gifts (Eph 4:1)

## Baptism of the Holy Spirit



1. The word Baptism is derived from the Greek word “Baptizo” which means “sink into”.

2. The word “Baptism” in these verses means “to become one with” (I Cor 12:13; Rom 6:3; Gal 3:27).

3. It represents the inclusion of an

individual into Christ. When he accepts Jesus Christ.

4. Baptism of the Holy Spirit is not a second experience but filling of Holy Spirit is repeated, which means willingly submitting or surrender all our desires, whole life to him completely (Acts 4:31; Eph 5:18-29).


### Gifts and fruits of the Holy Spirit

- The giver of the spiritual gifts is the Lord Jesus and the Holy Spirit.
- The spiritual gifts are extremely varied person to person and gifts are not sign for the salvation not for our name, fame and our accomplishments but these are for the edification of the church and to fulfill his plans (I Cor 12:7-11; I Cor.12:4; Eph 4:12).
- Maturity of a Christian is measured by the fruit not by the gifts of the Holy Spirit (Gal 5:22, 23).

So may God enable us to understand the third person in the Trinity. And may we all be filled, strengthened and led by him in our personal, family and ministry life.

**- A.Appa Rao, Staff, RR Dist**

# MY STORY



I am D. Suresh from Nizamabad district. My family is from poor socio-economic status. My family hails from Hindu background. My mother came to know the Lord during my childhood. So, I used to go church from my childhood along with my mother but there never was any real devotion. I don't know about God truly during that time. So, I had my way with the worldly desires, being stubborn, abusive, with enjoying bad friendship.

During my 12th standard in 2012 Br. A.J Anandraj started an Evangelistic Bible study for the youth of our church, where for the first time, I attended an EU Bible study. I got attracted to the EU teachings and attended Evangelistic Camp.

In August 2012, I got MBBS seat in medical college at Mahabubnagar though I had any prior good coaching for it. Later I understood it was all because of God's grace and His plan in my life but not my ability.

I attended EC camp there and accepted Jesus Christ as my Lord and Saviour. EU bible studies, Fellowship

with students, Graduates and staff encouraged me to grow in the Lord. They spent their time, talent, treasure on me. It was very challenging to live a Christian life in the campus but God by His grace enabled me. I could experience God's amazing grace, love, protection in my Life.

I learnt many things about God, ministry and how to balance studies and ministry from loving Fellowship and mentoring of Senior Students, graduates, staff at Open Rooms and Homes.

Even though I was unworthy, by His grace, God enabled me to involve in ministry at various levels at Local ICEU, District and state Level.

After completion of my graduation I ministered as a graduate for one year. Then I really understood the problems of Graduates and how they sacrificially involve in ministry. It was tough to balance Job and ministry. During this period I prepared an exam for government job but I failed in that exam, I was disappointed but God comforted me and spoke to me that getting government job is not His will for me at that time.

Finally, in 2019, I appeared for NEET PG exam and again I was without much preparation, I got PG seat in Madhya Pradesh state through national counselling. Though the subject was not one of my interest but God spoke to me through his word from Acts 23:11 to go MP. So, I came here. It is very challenging to stay here. MP is full of Idolatry. You can experience the works of Evil spirits. Many times I was disappointed, depressed and cried to go back to my own place but God's Word and fellowship with EU members comforted me to stay here. There are many challenges we face in MP, like language, culture, food, no good friendship, disappointments, health issues, etc.

1. So, I urge you all to pray for me that I may live and testify according to God's Call.

2. Luke 10:2, Pray for MP ministry, still many districts are unreached.

- **Dr.Suresh**, Jabalpur

## వార్తలు

- ఐఐటీ–జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ పరీక్షలు రాసిన విద్యార్థుల అవగాహన కోసం గతేడాది సీట్ల భర్తీకి సంబంధించి విశ్లేషణతో కూడిన బుక్‌లెట్ అందుబాటులోకి తెచ్చినట్లు ఐఐటీ–జేఈఈ/నీట్ ఫోరం కన్వీనర్ కె.లలిత్‌కుమార్ తెలిపారు. మొబైల్‌లో పీడీఎఫ్ వర్షన్ కావాలనుకునే విద్యార్థులు 9849016661 నంబరుకు వాట్సప్‌లో ఇంజినీరింగ్ కేటగిరీకి 'బుక్‌లెట్' అని, మెడికల్ కేటగిరీకి 'నీట్ బుక్‌లెట్' అని సందేశం పంపవచ్చని సూచించారు.

- డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్–తెలంగాణ (దోస్త్) కు సంబంధించి సమస్యలు ఉంటే హైదరాబాద్ దోస్త్ కార్యాలయంలోని అధికారులను ఫోన్‌లో సంప్రదించవచ్చని కన్వీనర్ ఆచార్య లింబాద్రి ఒక ప్రకటనలో సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సహాయ కేంద్రాలున్నాయని, వాటి వివరాలను దోస్త్ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. సమస్యల పరిష్కారానికి 040 66662262 తోపాటు ఎం.విజయారెడ్డి (9948665161), డి.వసుంధర (9849065364), టి.సురేష్‌కుమార్ (7660020720)లను సంప్రదించవచ్చని తెలిపారు.



# సెప్టెంబరు 2020

# ప్రార్థనాంశాలు

**నార్త్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:

ఆదిలాబాద్ – సహో. లూథర్ కింగ్

కరీంనగర్ – సహో. డి. రాము

స్టాఫ్:

కరీంనగర్ – సహో. ఎన్. మోహన్ & సహోదరి. స్నేహ లత

స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి. రఘుపతి

### చెన్నూరు

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, ప్రస్తుత పరిస్థితులలో దేవుని కాపుదల, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ ఆన్‌లైన్‌లో 30 నిముషాలు ప్రార్థించుట బట్టి స్తుతించండి

ఇబియస్‌లు స్టార్ట్ అగునట్లు, న్యూ స్టూడెంట్స్ కాంటాక్ట్ కొరకు, సిస్టర్ రాజమణి లాండ్ సమస్య కొరకు, స్టూడెంట్స్ శోధనలను అధిగమించునట్లు ప్రార్థించండి

### గోదావరిఖని

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, జెఎన్‌టియు మంథని స్టూడెంట్స్‌కు ఆన్‌లైన్‌లో స్టార్ట్ అయిన బైబిల్ స్టడీస్, ప్రస్తుత పరిస్థితులలో దేవుని కాపుదల, పాజిటివ్ వచ్చిన వారి స్వస్థత మరియు సిస్టర్ మంజుల రాజశేఖర్, వర్ష ప్రేమ్, వాణి శివ, అనూష పున్నారావులకు దేవుడు అనుగ్రహించిన బిడ్డల నిమిత్తమై స్తుతించండి

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ ఆరోగ్యం నిమిత్తం, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, ఇయర్ ప్లాన్, పరిచర్యలో అందరూ ఇన్వాల్వ్ అగునట్లు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు ఫ్యూచర్ కొరకు, బ్రదర్ డేవిడ్ పూర్తి స్వస్థత నిమిత్తం, బ్రదర్ రామకృష్ణ ఉద్యోగ ప్రయత్నం, పోలీస్ ట్రైనింగ్‌లో ఉన్న బ్రదర్ మహేష్, బ్రదర్ శివల కొరకు ప్రార్థించండి

### కరీంనగర్

ప్రస్తుతం జరుగుచున్న పరిచర్య, ఇయు మరియు ఇజియఫ్ కుటుంబాలకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి

క్రమంగా ఇజియఫ్, బిబియస్ జరుగుటకు, ఓపెన్ హోమ్స్ కొరకు, గర్ల్స్ పరిచర్య, బ్రదర్ మోహన్, బ్రదర్ తిరుపతి, బ్రదర్ చందులాల్, బ్రదర్ స్టీవెన్, బ్రదర్ తిమోతి, బ్రదర్ సునీల్ కొరకై ప్రార్థించండి

### జెఎన్‌టియు జగిత్యాల

ప్రారంభించబడిన బిబియస్‌ను బట్టి స్తుతించండి

అర్థవంతమైన బైబిల్ స్టడీస్ ద్వారా పరిచర్య దర్శనం పెంపొందునట్లు, బ్రదర్ ఐజక్ ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ మరియు ఫ్యూచర్ నిమిత్తం ప్రార్థించండి

### మెట్‌పల్లి

ఇయు మరియు ఇజియఫ్ సభ్యులందరి కుటుంబాలకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి

సిస్టర్ లూదియ, సిస్టర్ చందనలకు సుఖప్రసవం, క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, సిస్టర్ సాహస తండ్రిగారి ఆరోగ్యం, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్ కొరకు, మెట్‌పల్లిలో బైబిల్ స్టడీ స్టార్ట్ అగుటకు దేవుడు ద్వారాలు తెరచునట్లుగా ప్రార్థించండి

### సిరిసిల్ల

జరుగుచున్న బిబియస్‌లు, 2/2 సెషన్స్, ఇయు పరిచర్య కొరకై స్తుతించండి

బ్రదర్ సుధీర్ భార్య సంగీత ఆరోగ్యం, ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ రాజశేఖర్ ఇ–సెట్ ఎగ్జామ్, కుటుంబ రక్షణ, బ్రదర్ సాయి పాల్ ఆర్థిక అవసరతలు మరియు కుటుంబ రక్షణ, బ్రదర్ పీటర్ తల్లి గారికి కిడ్నీ స్టోన్స్ నుండి స్వస్థత నిమిత్తం ప్రార్థించండి

**కొడైమల్**

క్రమంగా జరుగుచున్న బిబియస్ బట్టి స్తుతించండి

బిబియస్ అర్థవంతంగా జరుగునట్లు, బ్రదర్ డానియేల్ హెచ్‌సియు ఎగ్జామ్ ప్రిపరేషన్ మరియు ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ యోహాన్ స్టడీస్, ఆత్మీయ ఎదుగుదల మరియు తల్లిదండ్రుల పరిచర్య, బ్రదర్ ప్రవీణ్ ఆరోగ్యం, సిస్టర్ పెర్సిస్ న్యూ జాబ్ మరియు కుటుంబం కొరకు ప్రార్థించండి

**వెస్ట్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. ఆర్. వినయ్ కుమార్

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహెూ. జి. మహారాజ్

మెదక్ – సహెూ. పి. నరేందర్

స్టాఫ్:

ఆర్మూర్–సహెూ.కె.రవికుమార్ & సహెూదరి.అరుణ కుమారి

సంగారెడ్డి – సహెూ.సి.హెచ్.ప్రభాకర్ & సహెూదరి.సుష్మ

స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్ధిపేట–సహెూ.సి.సిహెచ్.నాగరాజ్

**సిద్ధిపేట**

రెగ్యులర్‌గా జరుగుచున్న ఇజియఫ్, కోవిడ్ మరియు ఇతర విషయాల నుండి కాపుదల, యంపిసిలు ప్లాన్ చేయడాన్ని బట్టి స్తుతించండి

గవర్నమెంట్ మెడికల్ కాలేజీ గర్ల్స్ ఇబియస్ క్రమంగా జరుగునట్లు, గాస్పల్ ఈవెనింగ్ జరుపుటకు, గవర్నమెంట్ హాస్పటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ శ్రీవాణి ఆరోగ్యం కొరకు, బాయ్స్ ఇబియస్ క్రమంగా జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్స్‌ను మెంటర్ చేయునట్లు, ఇయర్ ప్లాన్ మరియు నూతన కమిటీల నిమిత్తం ప్రార్థించండి

**పఠాన్ చెర్వు**

అందరికి కోవిడ్ నుండి కాపుదల, సిస్టర్ సుమిత్ర మరియు సిస్టర్ కవిత, ఆమె కుమార్తెకు కోవిడ్ నుండి స్వస్థతకై స్తుతించండి

అందరి కాపుదల, బైబిల్ స్టడీస్ మరియు యంపిసిలు క్రమంగా జరుగునట్లు, అందరి ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి

**కామారెడ్డి**

క్రమంగా జరుగుచున్న ఇబియస్, స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అందరికి దేవుడు అనుగ్రహించిన మంచి ఆరోగ్యమును బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఇబియస్‌కు క్రమంగా అటెండ్ అగునట్లు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్ నిమిత్తం, ఈ అకడమిక్ ఇయర్‌లో పరిచర్య, సీనియర్ స్టూడెంట్స్ మినిస్ట్రీని అర్థం చేసుకొని పరిచర్యను సొంతం చేసుకొనుటకు, బిబియస్‌కు క్రమంగా అటెండ్ అగునట్లు ప్రార్థించండి

**సంగారెడ్డి**

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అందరికి కోవిడ్ నుండి కాపుదల, 2 నెలలగా జరుగుచున్న ఆన్‌లైన్ ప్రార్థనలు, క్రమంగా జరుగుచున్న బాయ్స్ మరియు గర్ల్స్ బైబిల్ స్టడీస్, యంపిసి సెల్స్‌లో నూతన పద్ధతుల ద్వారా బోధన, నూతన కమిటీ కొరకై స్తుతించండి

సిస్టర్ షెరీన్ మరియు బ్రదర్ నరేంద్రల ఆరోగ్యం, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, జెఎన్‌టియు సుల్తాన్‌పూర్‌లో క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, ఎమ్ఎన్ఆర్ మరియు ఐఐటి–హైదరాబాద్‌లో కాంటాక్ట్స్ లభించునట్లు, ఫలభరితమైన యంపిసిల కొరకు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ జాబ్స్ మరియు సెటిల్‌మెంట్ నిమిత్తం ప్రార్థించండి

**జహీరాబాద్**

ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా జరిగిన గాస్పల్ మీట్, ఫాలో అప్ (అటెండెడ్–4), అందరి కాపుదల, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, మహేంద్రలో జాబ్స్ వచ్చిన బ్రదర్ ఉదయ్ మరిము బ్రదర్ ప్రవీణ్ కొరకు, బ్రదర్ అనీల్ స్టార్ట్ చేసిన నూతన బిజినెస్ బట్టి స్తుతించండి

అందరి అత్మీయ ఎదుగుదల, అర్థవంతమైన పరిచర్య నిమిత్తం ప్రార్థించండి

**సౌత్ తెలంగాణ**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహెూ. సి.హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ – సహెూ. వెంకటస్వామి

స్టాఫ్:

మహబూబ్‌నగర్–సహెూ.యం.ఓబులేసు & సహెూదరి.గౌరి దేవి

నల్గొండ – సహెూ.యన్.శ్రీనివాస్ & సహెూదరి.ఉషా

స్టాఫ్ కో–ఆర్డినేటర్: సూర్యపేట – సహెూ.సుధాకర్

గ్రాడ్యుయేట్ హెల్పర్:–సహెూ. జి. దేవేందర్, గద్వాల్

## షాద్‌నగర్

రమాదేవి వివాహం, ఇయర్ ప్లాన్, జరుగుచున్న పరిచర్య కొరకై దేవుని స్తుతించండి

ఇయర్ ప్లాన్ అమలుపరుచునట్లు, రెగ్యులర్‌గా కాంట్రిబ్యూషన్స్ పంపుటకు, ఇబియస్ స్టార్ట్ చేయుటలో దేవుని కృపకై ప్రార్థించండి

## మహబూబ్ నగర్

నూతన కమిటీలకై స్తుతించండి

స్థానిక చర్చిలలో ఇయు పరిచర్యను పరిచయం చేయుటకు, కోవిడ్ పరిస్థితులు తొలగి కాలేజీలు తిరిగి స్టార్ట్ అగుటకు, బైబిల్ స్టడీస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి

## మిర్యాలగూడ

ఇయు మరియు ఇజియఫ్ సభ్యులందరి కుటుంబాలకు దేవుని కాపుదల, నూతనంగా చేర్చబడిన గర్ల్ స్టూడెంట్స్, బ్రదర్ జగదీష్ కుటుంబం కోవిడ్ నుండి విడుదల పొందుటను బట్టి స్తుతించండి

ఇయర్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయునట్లు, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, నూతన కాంటాక్ట్స్ కొరకై ప్రార్థించండి

## జడ్చర్ల

ఇనాగరల్ ఫంక్షన్, ఇయర్ ప్లాన్, న్యూ కమిటీ కొరకై స్తుతించండి

న్యూ స్టూడెంట్స్ కాంటాక్ట్స్ , బైబిల్ స్టడీస్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ మరియు మెంబర్స్ అందరి కొరకు ప్రార్థించండి

## వనపర్తి

ఇయర్ ప్లాన్, అందరి కుటుంబాలకు దేవుని కాపుదల, బ్రదర్ రాములు కోవిడ్ నుండి స్వస్థత కొరకై స్తుతించండి

పరిచర్యలో అందరూ చురుకుగా పాల్గొనునట్లు, క్రమంగా క్వయిట్ టైమ్ మరియు ప్రార్థన కలిగియుండునట్లు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు పరిచర్యను బాలెన్స్ చేయునట్లు, బ్రదర్ హుస్సేన్ కుటుంబానికి కోవిడ్ నుండి పూర్తి స్వస్థత కొరకు ప్రార్థించండి

## నక్రేకల్

క్రమంగా జరుగుచున్న ఇజియఫ్, గ్రాడ్యుయేట్ కుటుంబాల ఆరోగ్యం బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ కాంటాక్ట్స్ కొరకు, ఇబియస్ స్టార్ట్ అగునట్లు, ఇజియఫ్ కమిటీ చురుకుగా పని చేయునట్లు, సిస్టర్ యేసుమణి సుఖ ప్రసవం కొరకు, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్ కొరకు ప్రార్థించండి

## కోదాడ

క్రమంగా జరుగుచున్న యంపిసిలు, బైబిల్ స్టడీస్, అందరికి దేవుడు అనుగ్రహిస్తున్న కాపుదలకై స్తుతించండి

బ్రదర్ కొండలరావ్ మరియు సిస్టర్ హేమలతకు గవర్నమెంట్ జాబ్, సిస్టర్ హేమలత సుఖ ప్రసవం, బ్రదర్ జోయల్ మరియు బ్రదర్ జోసఫ్ వివాహాలలో దేవుని చిత్తం, బ్రదర్ రత్నాకర్ ఆత్మీయ ఎదుగుదల మరియు కెరీర్ నిమిత్తం ప్రార్థించండి

## సూర్యపేట

నూతన కమిటీ, నూతన స్టాఫ్ కో-ఆర్డినేటర్ బ్రదర్ సుధాకర్ కొరకు, అందరి కాపుదలను బట్టి స్తుతించండి

బ్రదర్ ప్రశాంత్ జాబ్, వివాహం, సోదరి కుటుంబ సమస్య కొరకు, సిస్టర్ పూజ కెరీర్, ఇబియస్ సెల్స్ నిమిత్తం ప్రార్థించండి

### ఈస్ట్ తెలంగాణ

రీజనల్ కో-ఆర్డినేటర్ – సహో. వేణు

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:ఖమ్మం – సహో. దయాకర్

వరంగల్ – సహో. యం. అనీల్

స్టాఫ్: సహో. రాజేష్ దాసరి & సహోదరి. జ్యోతి

స్టాఫ్ అండర్ ప్రొబేషన్:సహో. ఎల్. శ్రీధర్

## భద్రాచలం

ఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా జరుగుతున్న బైబిల్ స్టడీస్, ఎల్‌టి క్యాంప్ మరియు సియమ్‌టిసికి హాజరైన విద్యార్థులను బట్టి, గురుకుల డిగ్రీ కళాశాల మరియు ఎస్టి బాయ్స్ హాస్టల్స్‌లో జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

గురుకుల డిగ్రీ కళాశాలలోని అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్, ప్రస్తుతం ఉన్న స్టూడెంట్స్ స్టెబిలిటీ, లోకల్ గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు బైబిల్ స్టడీస్ నిమిత్తం ప్రార్థించండి

## భూపాలపల్లి

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ గ్రాడ్యుయేట్స్ మధ్య సహవాసం, స్టూడెంట్స్ స్టడీస్, బ్రదర్ శంకర్ కుటుంబం కొరకు ప్రార్థించండి

## జనగాం

ప్రస్తుత పరిస్థితిలో స్టూడెంట్స్ అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, స్టడీస్ కొరకై ప్రార్థించండి

**రాంపూర్**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్‌తో సహవాసం కలిగియుండునట్లు, బ్రదర్ అరుణ్ మరియు రాజుల ఇండస్ట్రీ గ్రోత్ కొరకు ప్రార్థించండి

**ఏటూరినాగారం**

స్టూడెంట్స్ కాన్టాక్ట్స్ నిమిత్తం ప్రార్థించండి

**ములుగు**

గోవిందరావ్ పేట లోకల్ స్టూడెంట్స్ కొరకు ప్రార్థించండి

**పరకాల్**

లోకల్ స్టూడెంట్స్, బ్రదర్ ఉప్పయ్య కొరకు ప్రార్థించండి

**ఘనపూర్**

స్టూడెంట్స్ అందరి కాపుదల బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్‌తో సహవాసం కలిగియుండునట్లు ప్రార్థించండి

**తొర్రూరు**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్‌తో సహవాసం కలిగియుండునట్లు, సిస్టర్ ఉపేంద్ర వివాహం నిమిత్తం ప్రార్థించండి

**నరసంపేట**

ప్రస్తుత పరిస్థితిలో అందరి కాపుదలను బట్టి స్తుతించండి

స్టూడెంట్స్ స్టడీస్, బ్రదర్ సునీల్ వివాహం కొరకు ప్రార్థించండి

**వరంగల్**

అందరి కుటుంబాలకు దేవుని కాపుదల, విజయవంతంగా నిర్వహించబడిన ఓరియంటేషన్ మరియు ఇనాగరల్ ప్రోగ్రామ్స్, ఇయర్ ప్లాన్ కొరకై దేవుని స్తుతించండి

ఇయర్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్, కమిటీ మెంబర్స్ అందరు పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు, ఇయు స్టూడెంట్స్ అందరి ఆత్మీయ ఎదుగుదల, ఆర్థిక అవసరతలు, వారి కుటుంబ రక్షణ, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ ఫ్యూచర్, కాలి గాయముతో బాధ పడుచున్న బ్రదర్ రాజేష్ తండ్రి గారి ఆరోగ్యం, బ్రదర్ వెంకటరత్నం గారి కుటుంబ ఆదరణ, స్టాఫ్ ఫ్యామిలీ కొరకు, కోవిడ్ డ్యూటీ చేస్తున్న సిస్టర్ మేరి మరియు సిస్టర్ నాగమణి కొరకు, తల్లి గారిని కోల్పోయిన సిస్టర్ ఆని శామ్యూల్ కుటుంబ ఆదరణ, సిస్టర్ ఝాన్సి రాణి సుఖ ప్రసవం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు మరియు కెరీర్ నిమిత్తం ప్రార్థించండి

## సెంట్రల్ తెలంగాణ

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు

రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్

స్టాఫ్:

హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి.నీతూ మస్సీ

రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి.సుజానా వెస్టన్

కూకట్‌పల్లి – సహో.జి.సందీప్ & సహోదరి.సుమ సింధూరి

స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్

**వికారాబాద్**

సక్సెస్‌ఫుల్‌గా జరిగిన ప్రశ్న–జవాబుల సెషన్స్, సిస్టర్ పల్లవికి దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి

సిస్టర్ పల్లవి మరియు బాబు (ప్రిమెచ్యూర్) ఆరోగ్యం, నూతనంగా రక్షణ పొందిన బ్రదర్ రాజు కొరకు ప్రార్థించండి

**కూకట్‌పల్లి**

స్టూడెంట్స్ మరియు గ్రాడ్యుయేట్స్ అందరికి దేవుడు అనుగ్రహించిన కాపుదల, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్ మరియు ఆన్‌లైన్ ప్రేయర్స్, ఇఇయఫ్, జిడిసి స్టూడెంట్ రిబ్కా వివాహం బట్టి స్తుతించండి

సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్, వివాహం మరియు సెటిల్‌మెంట్, గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్స్‌ని మెంటర్ చేయునట్లు, నూతన పద్ధతుల ద్వారా పరిచర్యలో ముందుకు సాగుటకు, తండ్రిని కోల్పోయిన స్టూడెంట్ బ్రదర్ శ్రీకాంత్ కుటుంబ ఆదరణ నిమిత్తం ప్రార్థించండి

**బిహెచ్ఇఎల్**

బ్రదర్ రమేష్ మరియు సిస్టర్ వసంతలకు కోవిడ్ టెస్ట్ నెగిటివ్ రిజల్ట్ బట్టి మరియు రికవర్ అయినందుకు, ఇఇయఫ్ కమిటీ ఇనాగరల్ బట్టి స్తుతించండి

జరుగుచున్న పరిచర్య, బైబిల్ స్టడీస్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, కోవిడ్ పాజిటివ్ వచ్చిన సిస్టర్ అనూష తల్లిగారి కొరకు, బ్రదర్ సాలుబాబు కుమార్తె ఆరోగ్యం, సిస్టర్ ప్రేమలత ఆంటీ ఆరోగ్యం, సిస్టర్ ఆలీస్ విక్టర్ ఆరోగ్యం, సిస్టర్ రూప మరియు సిస్టర్ ప్రియాంక ఆరోగ్యం మరియు సుఖప్రసవం, బ్రదర్ పవన్ స్కైలాబ్‌కు నూతన ఉద్యోగం నిమిత్తం ప్రార్థించండి

**రామంతాపూర్**

బ్రదర్ జయకుమార్‌కు రాంచి, జార్ఖండ్‌లో వచ్చిన ఉద్యోగం, ఇయు మరియు ఇజియఫ్ కుటుంబాలకు, చిన్న బిడ్డలు నేవాన్, స్తుతిక్, అవిషాలకు దేవుడు అనుగ్రహిస్తున్న కాపుదల, 8 మంది స్టూడెంట్స్‌తో స్టార్ట్ చేయబడిన గర్ల్స్ ఇబియస్ బట్టి స్తుతించండి

సిస్టర్ మాధవి సుఖ ప్రసవం కొరకు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి

**ఇబ్రహీంపట్నం**

ప్రస్తుత మహమ్మరి పరిస్థితులలో దేవుడు అనుగ్రహిస్తున్న కాపుదలకై స్తుతించండి

బిబియస్ స్టార్ట్ అగునట్లు, సిస్టర్ లూదియ నవీన్ సుఖప్రసవం కొరకు, బ్లడ్ ఇంప్రూవ్ అగునట్లు,

బ్రదర్ నవీన్ జాబ్ పర్మినెంట్ అగునట్లు మరియు ట్రాన్సఫర్, ఆత్మీయ ఎదుగుదల కొరకు, స్టూడెంట్స్ కుమార్, జెర్మియాల స్టడీస్ మరియు ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ రమేష్ ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి

**కొంపల్లి**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్, ఫాలోఅప్, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి

మైక్రో ప్రేయర్ సెల్స్ క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, స్టూడెంట్స్ ఆన్‌లైన్ క్లాసెస్ నిమిత్తం ప్రార్థించండి

**ఎల్‌బి నగర్**

జరిగిన సిఎమ్‌ఓపి, ప్రేయర్ వీక్, ఇనాగరల్ మీట్ బట్టి స్తుతించండి

యంపిసిలు, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, ఆస్థమాతో బాధ పడుచున్న స్టూడెంట్ బాలాజీ తల్లిగారి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి

**ఓయు జోన్**

కోవిడ్ నుండి స్వస్థత పొందిన వారంతా త్వరగా కోలుకున్నందుకు, బ్రదర్ ప్రసన్న వివాహం బట్టి స్తుతించండి

అందరి కాపుదల, అర్థవంతమైన యంపిసిలు, బైబిల్ స్టడీస్, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సిస్టర్ పద్మావతి మరియు బ్రదర్ పీటర్ బిల్లీ గ్రాహం పిహెచ్‌డి వర్క్, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న గ్రాడ్యుయేట్స్ అందరి కొరకు, ఇయర్ ప్లాన్, నూతన కమిటీ, బ్రదర్ సునీల్ కుమార్ ఆరోగ్యం, సిస్టర్ అరుణ భారతి తండ్రి గారి లంగ్ ట్రీట్‌మెంట్ నిమిత్తం ప్రార్థించండి

**వనస్థలిపురం**

అందరి కాపుదల, క్రమంగా జరుగుచున్న బిబియస్‌ల కొరకై స్తుతించండి

అందరి ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ చిల్డ్రన్ రక్షణ కొరకు ప్రార్థించండి

**బోయినపల్లి**

ఆగష్టు 16, 20వ తేదీలలో జరిగిన ఆన్‌లైన్ ఇవాంజిలిస్టిక్ ప్రోగ్రామ్స్‌కు హాజరైనవారిని బట్టి స్తుతించండి

ఫాలోఅప్, రెగ్యులర్ యంపిసిలు, ప్రస్తుత పరిస్థితులలో అందరి కాపుదల నిమిత్తం ప్రార్థించండి

**చేవెళ్ళ**

బ్రదర్ రాజు కుటుంబానికి అన్ని విషయాలలో దేవుడు అనుగ్రహించిన కాపుదల కొరకై స్తుతించండి

బ్రదర్ రాజు సహోదరి వివాహ ఏర్పాట్ల నిమిత్తం, దేవుని కాపుదల నిమిత్తం ప్రార్థించండి

**జీడిమెట్ల**

దేవుని ప్రణాళికలో నూతనంగా ప్రారంభమైన జీడిమెట్ల జోన్ కొరకు, ఇజియఫ్ ఏర్పాటు, సిస్టర్ మౌనికకు వచ్చిన కోవిడ్ నెగిటివ్ రిపోర్ట్, బ్రదర్ నానిబాబు, సిస్టర్ స్వప్నలకు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి

దేవునితో సహవాసం కలిగియుండునట్లు, ఆయన ఆలోచనతో పరిచర్య జరుగునట్లు, నూతన ఇయు కమిటీ, ఇనాగరల్ ప్రోగ్రామ్, ఇయర్ ప్లాన్ కొరకు, అందరి ఆరోగ్యం మరియు ఆర్థిక అవసరతల నిమిత్తం ప్రార్థించండి

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦



కథానిక

# నీడతన పూసే పూలు

"కోవిడ్-19 అన్‌లాక్ ప్రక్రియ ఇప్పుడు దేశమంతా మొదలయింది. అటువంటప్పుడు కేవలం అత్యవసరాలకు మాత్రమే ఇంటి నుండి బయటికి వెళ్ళండి. మీ ముఖముపై కవర్ లేదా మాస్క్ వేసుకొనేటప్పుడు మీ ముక్కు మరియు మూతి పూర్తిగా మూసుకొనే విధంగా జాగ్రత్త వహించండి. సార్వత్రిక స్థలాల్లో కనీసం రెండు గజాల దూరం పాటించండి. చేతులు, శ్వాసకు సంబంధించిన పరిశుభ్రతను పాటించండి. గుర్తుంచుకొండి... మీరు చేసే అతి చిన్న పొరపాటు అతి పెద్ద ప్రమాదానికి కారణం కావచ్చు."

ఈ 'కరోనా అలర్ట్ కాలర్ ట్యూన్' రోజు విని విని నోటికొచ్చేసింది. దాదాపు ఎవరికి కాల్ చేసినా, ఇదే అనౌన్స్‌మెంట్. ఇది వినడం కూడా దినచర్యలో ఒక భాగమైపోయింది.

ఈ అన్‌లాక్ ప్రక్రియ సందేశం విని విని జనాలకు కరోనా పట్ల భయం కూడా పోయింది. అసలు ఏమీ లేనట్లే, ఏమీ జరగనట్లే తిరుగుతున్నారు. సామాజిక దూరం పాటించడం కూడా ఎప్పుడో మర్చిపోయారు. ఎవర్ని కదిలించినా "నాకు తెలియకుండానే నాకు కరోనా వచ్చి వెళ్ళిందనుకుంటానండీ" అంటారు చాలా మంది.

అసలు ఈ కోవిడ్ కాలర్ ట్యూన్ విషయం ఎందుకొచ్చిందబ్బా! ఆ... గుర్తొచ్చింది. ఈ రోజు మార్నింగ్ నుండి వినీత్ అన్నకు కాల్ చేస్తున్నాను. కొన్ని సార్లు 'మీరు కాల్ చేస్తున్న సబ్‌స్క్రైబర్ వేరొక కాల్‌లో బిజిగా ఉన్నారు' అని వస్తే, చాలాసార్లు ఈ కోవిడ్ కాలర్ ట్యూన్ విన్నా! పాపం వినీత్ అన్న... ఇప్పుడు వర్క్ ఫ్రం హోం చేస్తున్నాడు. బాగా బిజీగా ఉంటున్నాడు. అన్న కాల్ చేసినప్పుడు, నేను బిజీగా ఆన్‌లైన్ క్లాస్లులో ఉంటా. బహుశా అన్న కూడా ఇదే కాలర్ ట్యూన్ చాలాసార్లు వింటూ ఉండవచ్చు.

ఇలా ఆలోచిస్తూ కూర్చొన్న నాకు ప్రక్కనే టేబుల్ పైన కాలేజీ బ్యాగ్... టేబుల్ కింద ప్యాకెట్ కూడా విప్పని ష్యూస్ బాక్స్ కపబడ్డాయి. మనస్సు చివుక్కుమన్నది. నేను క్లవర్ స్టూడెంట్‌ని, పైగా ఇ.యు స్టూడెంట్‌ని. ఇప్పుడు సమస్య అంతా నా క్యారెక్టర్ గురించి కాదు.

దినచర్య పూర్తిగా మారిపోయింది. సరైన క్వయిట్ టైం లేదు. ప్రార్థన లేదు. బైబిల్ చదువుకోవాలనే

ఆశ, ప్రార్థన భారం కలగడం లేదు. నేను సరిగా లేననే విషయం తెలుస్తున్నా, ఎక్కడ ఆ బాధ కన్పించడం లేదు. ఆ సెన్సిటివిటీ పోయిందా? అన్పిస్తుంది.

కాలేజీలో ఉన్నప్పుడు అయితే, అన్నవాళ్ళు వచ్చేవారు. వాళ్ళని చూస్తే ఎంతో ఆనందం, ఎంతో ఉత్సాహం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఫోన్లో అప్పుడప్పుడు మాట్లాడుకుంటూ ఉన్నా ఏదో వెలితిగా ఉంటుంది. నా చదువు... భవిష్యత్తు...ఆత్మీయ స్థితి... అంతా ఆందోళనగా, గందరగోళంగా ఉంది. హాజరవ్వకపోతే అన్నవాళ్ళు ఫీలవుతారని, యాంత్రికంగా హాజరైన జూమ్ బైబిల్ స్టడీస్ ఎన్నో చెప్పలేను. ఇలా ఎన్ని రోజులు? లాక్‌డౌన్‌కు, అన్‌లాక్ ప్రక్రియకు నా దృష్టిలో ఎలాంటి బేధం లేదు. రెండూ ఒకటే! ఈ కరోనా కాలంలో నాలో చాలా మార్పు కలిగింది. చురుకుదనం పోయింది. అన్నిటిపై నిరాశ, నిర్లిప్తత, నిరాసక్తి. బహుశా ఇంట్లోనే ఇంతకాలం ఉండడం వలన నాకు సరైనా సహవాసం, ఫాలోఅప్ లేకపోవడం దీనికి కారణమా? ప్చ్! ఏమీ అర్థం కావడం లేదు.

బ్యాగు పక్కనే ఉన్న సెల్‌కు వాట్సాప్ మెసేజ్ రావడంతో అప్రయత్నంగా అందుకుని ఓపెన్ చేశా! చర్చి గ్రూప్‌లో 'ఆరార్కే మూర్తి' గారి ప్రసంగం అది. మార్చి– ఆగష్టు కాలంలో నాకు ఇష్టమైన ప్రసంగాలు అంటే ఆరార్కే మూర్తి, రవి జకర్యా గారి వర్తమానాలు, ఇష్టమైన పాటలు, ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు, దేవరాజు గారి పాటలు... ఇవి వినడం కూడా మానేశా!

కాని ఎందుకో వినాలి అన్పించి ఓపెన్ చేశా!

"కొన్ని పూలు నీడన, కటిక చీకటిలో పూస్తాయట. ఈ పుష్పాలు చీకటికి, మారు మూల ప్రాంతాలకు అసలు భయపడవట. నిజానికి అలాంటి చోట్లనే అవి పూస్తాయి, విరబూస్తాయి. ఆత్మీయ ప్రపంచంలో కూడా ఇలాంటివే ఉంటాయి, ఇహలోకపు పరిస్థితులు విషమించినప్పుడే ఇవి విరబూస్తాయి. దిగులు మబ్బు కమ్మి మసకేసినప్పుడే పుష్పిస్తూ సువాసనలు ఇస్తాయి."

ప్రియ శ్రోతలారా! వింటున్నారా?

"పౌలు రోమ్‌లో ఖైదుగా ఉన్నాడు. అతని జీవితంలో కమ్ముకుంటున్న మసక చీకట్లోనే ఆత్మ పుష్పాలు రంగులు విరజిమ్ముతూ తలెత్తుతున్నాయి. ఇంతవరకు పౌలు తన జీవితంలో పూలు పూయడం చూసి ఉంటాడు గానీ, ఇంత ఆకర్షణీయంగా కళ్ళు జిగేలు మనిపించే రంగులతో విరబూయడం ఎన్నడూ చూడలేదు. అంతకు ముందెన్నడూ లేనన్ని వాగ్దాన సంపదలు పౌలును ఆహ్వానిస్తున్నాయి.

ఈ సంపదల్లో క్రీస్తు కృప, ఆయన ప్రేమ, ఆయన ఇచ్చే శాంతి, ఆనందం ఉంటాయి. మసక చీకటి కమ్మినప్పుడే అవి ప్రకాశిస్తాయి. ఆ చీకటి లోయలే దేవుని మహిమను వెల్లడి చేసే అరుణోదయాలౌతాయి. వెలుగు ఉన్న చోటెల్లా నీడ కూడా ఉంటుంది."

ఇలా ఆరార్కే గారి మాటలు మృదుమధురంగా హృదయంలోకి మెత్తగా దిగుతున్నాయి. ఎంతో హాయి అన్పించింది. దేవుడు తన చల్లనైన చేతితో తాకినట్లు అనుభూతి కల్గింది.

మనస్సును ఉత్తేజపరుస్తూ... ఆత్మీయ పథం వైపు నడిపించే ప్రసంగాలు వినడం, పాటలను ఆస్వాదించడం, మంచిపుస్తకాలు చదవడం ఎందుకు చేయలేక పోయానబ్బా?

క్రీస్తు ఆజ్ఞ మేరకే మనం సముద్రం దాటుతున్నప్పటికీ తుఫానులు రావు అనుకోకూడదు. మన వేదనల్లో క్రీస్తు ప్రత్యక్షమవడం ఆలస్యం అవుతుంటే, అది మన విశ్వాసం పరీక్షకు గురై దృఢపడడానికే.

మీ విశ్వాసం ఏమైంది? మెల్లగా గద్దించాడు క్రీస్తు వాళ్ళని. "ఓ గాలి... ఓ అలల్లారా... మీరు మాకేమి హాని చేయలేరు. క్రీస్తు మా పడవలో ఉన్నాడు" అని ఎగిసి పడే అలలతో అరచి చెప్పరెందుకూ?

"అవతలి వైపుకు వెళ్దాం అన్నాను గానీ... మధ్యలో మునిగి పోదాం అనలేదుగా."

ఎప్పుడో ఎక్కడో విన్న మరో ప్రసంగం గుర్తొచ్చి మనస్సుకు ఊరట నిచ్చింది.

– వి. శ్యామలా కృపారావు, ఏ.జి.జోన్.




# యెహోవాయే స్వాస్థ్యముగా కలిగిన గోత్రానికి కర్త

ఇశ్రాయేలు చరిత్రలో లేవి గోత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. హీబ్రూలో 'లేవి' అనే పదానికి అర్థం 'చేరడం' లేదా 'హత్తుకొనడం'.

## లేవి కుటుంబము

యాకోబు, లేయాలకు కలిగిన సంతానంలో మూడవ కుమారుడు లేవి (ఆది 29:34). క్రీ.పూ 1590 సం॥లో పద్దనరాము అనే ప్రాంతంలో లేవి జన్మించినట్లుగా చరిత్ర చెబుతుంది. రూబేను, షిమ్యోను అతని అన్నలు. అలాగే యూదా, ఇశ్శాఖారు, జెబూలూను లేవి తమ్ముళ్లు. దీనా అతని చెల్లెలు.

## లేవి జీవితం/ గుణాలక్షణాలు

లేవి ప్రస్థానం బైబిల్‌లో మొట్టమొదటిసారిగా తన చెల్లి దీనాకు జరిగిన అన్యాయమును బట్టి మొదలైనది. షెకెము అను ఊరిలో హమోరు కుమారుడగు షెకెము, దీనాను చెరిపి అవమానపరిచాడు (ఆది 34:2). ఈ విషయం లేవి విని, "ఇశ్రాయేలు జనములో అవమానకరమైన కార్యము జరిగినదని, అది చేయరాని పని గనుక ఆ మనుష్యులు సంతాపము పొందిరి, వారికి మిగుల కోపము వచ్చెను" (ఆది 34:7). అందుకు ప్రతీకారంగా హమోరును, అతని కుమారుడైన షెకెమును, ఆ ఊరిలోని పురుషులందరిని ఎవరికీ తెలియకుండా చంపి, వారి గొర్రెలను, పశువులను, గాడిదలను, ఊరిలోనిదేమి, పొలములోనిదేమి వారి ధనం యావత్తు తీసుకొని, వారి పిల్లలందరిని, వారి స్త్రీలను చెరపట్టి ఇండ్లలో ఉన్నదంతయు దోచుకొని ఆ ఊరిని నిర్మూలించి షెకెము ఇంటి నుండి దీనాను తీసుకెళ్లారు. ఇదంతా



చూసినప్పుడు లేవి ధైర్యం మెచ్చుకోదగినదిగా కనిపిస్తుంది. సోదరులెవ్వరు చేయని సాహసం చేసాడతడు. కారణం దీనాపై ఉన్న ప్రేమ. అన్యాయాన్ని, పాపాన్ని సహించలేని గుణం. అతని వంశమైన లేవీయులు దేవుని పక్షమున నిలబడ్డారు (నిర్గ 32:26). అంతే కాకుండా లేవికి కోపం ఎక్కువగా ఉందని మనం చూడవచ్చు. షెకెమును మాత్రమే చంపకుండా ఊరిలో ఉన్న ప్రతి పురుషుని చంపాడు. కపటముగా మాట్లాడే స్వభావం కలిగి ఉన్నాడు. లేవి 137 సం॥లు జీవించి మరణించాడు (నిర్గ 6:16).

## లేవీయుల ఆధిక్యతలు

దేవుడు లేవీయులకు చాల ప్రత్యేక ఆధిక్యతలు ఇచ్చాడు.

1. అహరోనుతో కలిసి పరిచర్య చేయడానికి మరియు సాక్ష్యపు గుడారం ఎదుట సేవ చేయడానికి లేవీయులను దేవుడు ఎన్నుకున్నాడు (సంఖ్యా 18:2).

2. అహరోనుతో కలిసి ప్రత్యక్షపు గుడారములోని సమస్త సేవను కాపాడటం (సంఖ్యా 18:4).

3. అహరోనుకు లేవీయులు పరిచారకులుగా ఉండటానికి దేవుడు అవకాశం ఇచ్చాడు (సంఖ్యా 3:6).

4. దేవుని మందిర సేవచేయుటకు యెహోవా లేవీయులను తనయొద్దకు చేర్చుకొనుటయు, సమాజం ఎదుట నిలిచి వారు చేయవలసిన సేవ చేయునట్లు దేవుడు ఇశ్రాయేలీయుల సమాజములో నుండి లేవీయులను వేరుపరిచాడు (సంఖ్యా 16:9).

5. లేవీయులను యెహోవా నిబంధన మందసమును మోయుటకు, యెహోవా సన్నిధిని నిలుచుటకును, ఆయనను సేవించి ఆయన నామమును బట్టి దీవించుటకును, లేవి గోత్రపువారిని ఆ కాలమున యెహోవా ఏర్పరచుకొనెను (ద్వితీ 10:8).


## లేవి నుండి నేర్చుకోవలసిన విషయాలు

1. దీనాపై జరిగిన అన్యాయాన్ని బట్టి లేవి ప్రతిస్పందించాడు. మన చుట్టూ ఉన్న స్త్రీల పైన చాలా అన్యాయాలు మరియు హత్యాచారాలు జరుగుతున్నాయి. వీటి గురించి విన్నప్పుడు మనం ఎలా ప్రతిస్పందిస్తున్నాం? ఎలా ప్రార్థిస్తున్నాం?

2. దేవుడు లేవీయులను చాలా ప్రత్యేకంగా ఎన్నుకున్నాడు. ఎవరికీ లేని ధన్యత దేవుడు వాళ్లకు ఇచ్చాడు. దేవునికి తన బిడ్డల పట్ల ఒక ప్రత్యేకమైన ఉద్దేశము ఉంది అని గ్రహించాలి. ఆ ఉద్దేశంలో మన స్థానం ఏమిటో తెలుసుకొని మనం జీవించాలి.

3. లేవీయులు దేవుని మందిర పరిచర్యలో చాల నమ్మకంగా పరిచర్య చేసారు. దేవుడు మనల్ని ఏ పరిచర్యకైతే పిలిచాడో దానిని నమ్మకంగా చేయాలి.

**– డి.ఆర్.కె.మహేష్,** ఐడిపియల్ జోన్





# Marriage
## Keeping the love alive !

The love between a husband and wife is almost like the love between a believer and the Lord. This beautiful relationship starts when our spouses become part of our lives, just as our walk with the Lord starts when we invite HIM into our lives.

What John the beloved says in Revelation 2:4 -" Yet I have this against you that you have forsaken your first love" happens in our marriages too. After a while, the spark in our marriages is missing. We tend to go through the motions. Our marriages become dry and insipid, and couples are at a loss to know the diagnosis and management. At any stretch of imagination, I am not an expert on this, but I take shelter in what C.S Lewis said: "Think of me as a fellow patient in the same hospital, who having been admitted a little earlier, could give some advice" …

Rowland Croucher talks about two kinds of love in marriage. The first is Romantic love, a mix of Psychosexual and biochemical drive plus a hunger for nurture and approval - almost a mystical experience. It is more in the early years of marriage, and is to a considerable extent, driven by the surge of our hormones. The second is Realistic love, where two people share common interests and do things together. This kind of love actually grows in the EVERYDAYNESS of marriage. The thing that counts most is shared companionship that is mutually satisfying. But, the key to this is that we must learn to think not only with our hormones - also with our brains!

When the surge of hormones is waning, the couple is pushed into another mode. Suddenly we start noticing irritating habits, insensitivity,

selfishness, or laziness in our partners. They were always there, but the hormones had masked them! Now, it is a challenge to continue to love as before. It is a different ball game!

Paul writing to the Romans said, “Keep your spiritual fervor,” The same advice holds good for our marriages too. We should strive to keep the flame alive. Whenever we think of love, we tend to think of emotions. We link love with pleasant feelings and emotions. This is only partly true. Love is an action word, a verb. The important thing is, that our partner must feel loved. Only then, he or she can respond with love. When we are considerate, help in some task, defend and support in times of need, offer a simple word of appreciation, are quick to apologize, and generous in forgiving, it most certainly touches that sensitive area, and the effects last a long time. We need to train ourselves in these practices.

The first thing to realize is that we are wired differently and speak different love languages. His needs and Her needs are different, and they think differently. Her love language may be spending quality time together - listening to her, and validating her reasoning with appreciation and a gentle touch, may work wonders! His love language may be words of affirmation - trusting, encouraging and admiring him, and offering physical intimacy, may go a long way! Couples should understand each other’s love language and respond. This is important in keeping the flame alive.




Husbands and wives must get ready for the arrival of children. Pregnancy, child birth, breast feeding, sleepless nights and changing nappies are quite taxing for a woman. Naturally, romantic love will have to take a back seat. This is the time when the husband starts speaking the love language of Service. The wife appreciates and understands this language right away, and soon she responds with intimacy, which her husband would at any time, appreciate! When children are small, both the parents will sometimes have to act as mother and father simultaneously. This way too, love between the partners is strengthened. Through all their growing years, facing life together and looking to the Lord together for wisdom and guidance, further strengthens the bond.

When the children are gone, it is back to just the two of them – the empty nest syndrome! Here, they may face health issues, low finances, insecurity, rejection, sometimes, neglect by their children, all leading to a low self-esteem and loss of focus - Not a comfortable situation. Old age can be very

depressing in our country. Husbands and wives now need each other more than ever before. But while we see some couples so loving, some fight like cats. Somewhere, I remember reading that all fights are based on past events. Emotional Banking, a term coined by Stephen Covey explains this. To enjoy quality love in the evening of our lives, we need to start working from now on. A kind word, appreciation, and supporting each other in times of need, is like making a deposit in our account. A harsh word or insensitive remark amounts to a withdrawal. As we increase our deposits, we are paving the way for a healthy togetherness in later life (In spite of a few withdrawals, which are, of course, a part of our 'human' lives!) Facing difficulties together also helps us to enjoy each other's love in the later days (In spite of a few withdrawals, which are, of course, a part of our 'human' lives!) Facing difficulties together also helps us to enjoy each other's love in the later days.

So, let us make the best of the lives that God has given us, keeping our love for Him, and for each other alive!

**- Dr. Manohar Paul**

♦♦♦♦♦♦♦♦♦♦

ఆగష్టు'20 పజిల్

## పౌలు రెండవ మరియు మూడవ మిషనరీ ప్రయాణాలు


**అపొ. కార్య (15:36-19:20 అధ్యాయాలు)**

**జవాబులు**

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | 8 సీ | | | |
| 1 హ | స్త | కృ | త | ము | లై | న | ఆ | ల | య | ము | |
| | | | | 2 క | వీ | శ్వ | రు | లు | క్రే | ర్గ | |
| | | | డు | లో | | | | దు | 10 కెం | మా | |
| | | | కు | 9 భూ | | | | 13 యూ | | ణ | |
| | | | య | ది | 3 లూ | | | | | క్ష | |
| | 4 ప్రా | ర్థ | నా | స్థ | ల | ము | | | 10 తు | 11 ర | న్ను |
| | 5 మృ | తు | ల | పు | న | రు | త్థా | న | ము | | |
| | | | సా | | | | | | స | | |
| | | 6 బె | ర | య | | | | | శ్వా | | |
| | | | 14 చె | | | | | | 12 వి | | |

విజేత: సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి

**Title : WHY I AM A CHRISTIAN**
**Author : John Stott**
**Publisher : InterVarsity Press (IVP)**
**Pages : 140**
**Price : 314/-**




It was a blockbuster and great book of our times. In a nutshell, the book mainly talks about the pursuit of man after God, Love's serenity, Lust's darkness, all the shadows of doubts of a sinner, the claims of Jesus Christ, paradox of humanness, and God's crystal clear pursuit after man

WHY I AM A CHRISTIAN is the most basic and fundamental question that we all as believers encounter. The heart of the book is to provide us with the Truth that the question begs. It provides lucid, coherent, and correlative answers for the reason of WHY I AM A CHRISTIAN with claims of Jesus Christ and along with the radical realism of the Biblie. It also deals about the pursuit of God after man and man's pursuit after God.It talks about the transcendent reality of God and vacuum of alienation of a Man. It reveals the reality that Jesus Christ is still the centre and core of Christianity even in pluralistic society and a post modern culture.



I had a great experience reading this book in one of my travels. This book is really useful in preparation for gospel evenings and Christmas programs to present the claims of Christ in a logical way. It renews our soul, refreshes our mind and relaxes our body even.

John Stott was a well-known and world famous teacher, writer, pastor and missionary leader, who worked with All Souls Church, Langham place, London. He was the president of London Institute for Contemporary Christianity.

**- K. Raj Kumar,**
Staff on probation, Hyderabad



# ఆదర్శ మహిళ ఎలోయిస్ ప్లైరెట్

## మన మార్గదర్శి

ఎలోయిస్ ఉత్తర కెరోలీనాలోని మర్ఫీలో ఆగష్టు10, 1910లో జన్మించింది. ఆమె తండ్రి ఆల్ఫ్రెడ్ అన్ ఫెయిన్. తల్లి ఇడా ఫిలిప్స్. ఎలోయిస్ అందరికన్నా చిన్నది. చిన్నప్పుడు ఎంతో అనారోగ్యంతో బాధపడింది. ప్రకృతిని ఎంతో ప్రేమించేది ఎలోయిస్. మేఘాలలో ఆమె ఒక దర్శనాన్ని చూసింది. యేసు ప్రభువు మరియు ఆయనను వెంబడిస్తున్న గొర్రె పిల్లలు. ఆ దర్శనములో యేసు ఆమెకు తన చేతిలో వున్న గొర్రె పిల్లను చూపారు. దేవునితో గల ఆత్మీయ సంబంధము, క్షేమము, భద్రత, తన భవిష్యత్తు పరిచర్యను ఈ దర్శనము తెలియజేయుచున్నది.

వారి కుటుంబములో కలిగిన ఆర్థిక లోటును తీర్చడానికి ఎలోయిస్ తల్లి ఒక వసతిగృహమును నడిపేది. అక్కడ ప్రయాణీకులకు ఆతిధ్యం ఇచ్చేవారు. ఎలోయిస్ తన అక్కతో కలిసి రైల్వేస్టేషన్‌కి వెళ్ళి ప్రయాణీకులను ఆహ్వానించేది. ఎలోయిస్ అక్క ఆమెను 'వీజీ' అని పిలిచేది. ఎలోయిస్‌కి నాట్యము మరియు నటించడం అంటే ఎంతో ఇష్టం. నర్తకిగా ఆమె ఎన్నో బహుమతులు పొందింది. ఎలోయిస్ మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలకు సేవ చేసేది. సండేస్కూలు టీచరుగా బోధించేది. ఆ ప్రజలు చూడటానికి కఠినులుగా కనిపించినా వారి హృదయం ఎంతో మంచిదని ఆమె చెప్పేది. ఆతిధ్యం, కష్టపడి పనిచేసే స్వభావం ఆమె తన తల్లి దగ్గర వారసత్వంగా పొందింది.

ఎలోయిస్ మెథడిస్ట్ చర్చిలో నామకార్థ క్రైస్తవురాలిగా వుండేది. ఆమె లోకంలోని సంతోషాన్ని అనుభవించడానికి ఎంతో ఇష్టపడేది. 1928లో ఆమె తన చర్చికి వచ్చిన ప్రసంగీకుడు బోధిస్తుండగా దేవునికి తన హృదయాన్ని సమర్పించింది. మార్పు చెందిన తరువాత కూడా ఆమె నాట్య కార్యక్రమాల్లో పాల్గొంది. కాని 1 కొరింథీ 3:16 "మీరు దేవుని ఆలయమైయున్నారనియూ, దేవుడు మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా" అనే వాక్యం ద్వారా దేవుడు ఆమెతో మాట్లాడెను. తన పాస్టరు గారి సలహా చొప్పున ఎలోయిస్ కొలంబియా బైబిల్ కాలేజీలో వేదాంత విద్యను అభ్యసించడానికి నిర్ణయించుకున్నది. ఆమె తన శిక్షణాకాలంలో లోతైన ఆత్మీయ జీవితం కలిగి, గొప్ప సేవా జీవితం కొరకు దేవునిచే ఎన్నిక చేయబడినట్లుగా గుర్తించింది. ఎలోయిస్ హాస్యాన్ని ఎంతో ఇష్టపడేది. ఆమె ఎప్పుడూ నవ్వుతూ చెప్తూ, నవ్విస్తూ వుండేది.

ఆమె వ్యక్తులపై శ్రద్ధ చూపించేది. ఆమె ప్రేమతో ఎదుటి వారి సమస్యలను, భారాలను, భయాలను, బాధలను, కష్టాలను వినేది. ఎలోయిస్ ఎంతో నిరాడంబరంగా వుండేది. ఆమె తన గదిని తనకు వున్న సామగ్రితో ఎంతో అందంగా సర్దేది. ఆమె

చీరకట్టులో శ్రీమతి ఇందిరాగాంధీని పోలి వుందేది. ఆమె ఒక భారతీయ స్త్రీలా ఎంతో సౌందర్యంగా వుండేది. భారతీయ స్త్రీలలాగా పూర్ణహృదయముతో దేవుని ఏవిధంగా ఆరాధించాలో అమెరికా దేశస్థులు నేర్చుకోవాలని ఆమె అక్కడ జరిగిన ఒక సమావేశంలో చెప్పింది. ఎలోయిస్ జీవితాన్ని ప్రేమించే వ్యక్తి. క్రైస్తవ జీవితం దుఃఖంతో మూల్గే శవ యాత్ర కాదు. ఉత్సాహంగా జరుపుకొనే ఒక ఉత్సవం లాంటిది. ఎలోయిస్ ఈ సత్యాన్ని తన జీవితం ద్వారా చూపించింది.

1928లో అమెరికా దేశానికి ఆర్థిక సంక్షోభము ఏర్పడినపుడు ఆమె చర్చిలో యౌవన కార్యకర్తగా జీతం తీసుకోకుండా పరిచర్య చేసింది. ఆ సమయంలో దేవుడు ఆమె అవసరాలన్నీ తీర్చాడు. యౌవనస్తుల మధ్య ఆమె పనిచేస్తున్నపుడు దేవుడు ఆమెను ఎక్కడ సాక్ష్యం లేదో అటువంటి విదేశీ పొలములో పనిచేయాలని పిలుస్తున్నట్లుగా భావించింది.

ఎలోయిస్ తన జీవిత భాగస్వామి విషయంలో



రెండు షరతులను పెట్టింది. ఆమె కంటే వయస్సులో చిన్నవాడు కాకూడదు. ఆమె కంటే ఎత్తు తక్కువ వుండకూడదు. డా. స్టెరెట్ గారు ఈ రెండింటిలో విఫలమయ్యారు. కాని దేవుని చిత్తము కోసం ఎలోయిస్ తన షరతులను దేవుని బలిపీఠంపై పెట్టింది. దేవుని చిత్తప్రకారం జూన్10, 1938న నార్టన్ స్టెరెట్ గారితో ఎలోయిస్ వివాహం జరిగింది. వారి వివాహం ఎంతో నిరాడంబరంగా, దేవునికి మహిమకరంగా జరిగింది. ఆమె పని చేసిన సంఘము వారు ఆమెకు కావలసిన వివాహ గౌనును బహూకరించారు.

స్టెరెట్ దంపతులు ప్రజ్వలిస్తున్న అగ్నిలా పరిచర్యలో ముందుకు సాగిపోయారు. వారిద్దరిదీ ఒకే దర్శనం. అకుల ప్రిస్కిల్ల వలె దేవుని రాజ్య వ్యాప్తిలో భాగస్వామ్యులుగా పనిచేశారు. ఆమె నార్టన్ గారికి ఒక సహాయకురాలిగా వుండేది. నార్టన్ గారు లేనప్పుడు ప్రతి పరిస్థితిని చక్క బెట్టుటలో తగినంత కృషిచేసేది. అడ్మినిస్ట్రేషన్ అయినా, వంట పని అయినా, లెక్కలు వ్రాసే పని అయినా సందర్భానికి తగినట్టుగా బాధ్యతను నిర్వర్తించేది. భర్త చేయు పరిచర్యను మోకాళ్ళ మీద ప్రార్థనలో ఎత్తి పట్టుకొనేది. తన భర్త తప్పులను గమనించి ఆయనను సరిదిద్దేది. ఆమె తన భర్త లక్ష్యాలను నెరవేర్చుటలో తనను తాను పూర్తిగా సమర్పించుకొనిన మహిళ. ఆమె భర్త పరిచర్యకు గొప్ప సహాయకురాలే గాక చాల తెలివి కలిగి ఆలోచన చెప్పగల స్త్రీ. ఎలోయిస్ నార్టన్ దంపతులు ఇద్దరు పిల్లలతో ఆశీర్వదింపబడినారు. వారు గెరాల్డ్ మరియు ఆనీ. పిల్లలు మా హృదయాలకు సంతోషాన్ని ఇచ్చారు. ప్రజల హృదయ తలుపులు తెరవడానికి వారు మార్గమయ్యారు అని ఎలోయిస్ పలికేది.

"ఎలోయిస్ యేసు ప్రభువు ప్రేమ గురించి చెప్పలేదు. ఆమె యేసు ప్రభువు పేమను నా పట్ల చూపించింది. అది నా జీవిత నిర్దేశాన్ని మార్చుకోవడానికి, స్వస్థపడటానికి సహాయపడింది." అని కఠిన పరిస్థితుల గుండా వెళ్తున్న ఒక స్త్రీ ఎలోయిస్ చేత కౌన్సిలింగ్ చేయబడిన తరువాత చెప్పింది. ఎలోయిస్ వైవిధ్యం కలిగిన ఒక అరుదైన స్త్రీ. ఆమె ఎప్పుడూ ఇతరులకు గొప్ప మేలు జరుగుతుందనే దృఢమైన విశ్వాసంతో వుండేది. ఆమె ఎంతో నిజాయితీ, పారదర్శకత కలిగిన వ్యక్తి. ఎలోయిస్ వ్యక్తిగత శ్రద్ధ కలిగిన స్త్రీ. స్టడీ సెంటర్‌లోని విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల గురించి ఆమె గొప్ప ఆశ కలిగి వుండేది. వారికి ఆతిథ్యం ఇవ్వడం, ఆటలలో వారితో పాల్గోవటమే కాకుండా కొంత విలువైన సమయాన్ని వారితో గడిపేది. ఆమె ఎదుటి వారు ఆత్మీయంగా చిన్నవారైనా, పరిపక్వత చెందనివారైనా, తలాంతులున్నా లేకపోయినా వారిని గౌరవించేది. 'వస్తువులను ప్రేమించి మనుష్యులను ఎప్పుడూ ఉపయోగించుకోవద్దు, ఎప్పుడూ మనుష్యులను ప్రేమించి వస్తువులను ఉపయోగించుకోండి' అనే విషయాన్ని విద్యార్థులకు జ్ఞాపకం చేసేది. ఆమె ఎవరిని తక్కువగా చూసేది కాదు. పదవి, డబ్బు, బలం లేని వ్యక్తులకు సమాజంలో విలువ వుండదు. కాని అలాటి వారికి కూడా ఏదో ఒక విధంగా పరిచర్య చేసేది. ఆమె ఎంతో చురుకైన, కపటము లేని యధార్థమైన స్త్రీ. ఆమె ఎలాంటి సవాలునైనా ధైర్యంగా ఎదుర్కొనేది. ఆమె మిక్కిలి దాతృత్వపు స్వభావం కలిగివుండేది. ఆమె రాబోవు పరిణామాల గురించి ఆలోచించకుండా హృదయపూర్వకంగా ఇచ్చేది. ఆమె మరణించే సమయానికి ఆమె దగ్గర కొన్ని అవసరమైన వస్తువులు మాత్రమే వున్నాయి. ఆమె ఇతరుల అవసరాలు తీర్చడానికి తనను తాను వినియోగించుకొన్నప్పుడు, దేవుడు ఆమె అవసరాలు తీర్చాడు. ఆమె ఎంతో చక్కగా బోధించేవారు. ఆమె ఎప్పుడూ పక్కాగా వాక్యాన్ని సిద్ధపరుచుకునేది.

సమగ్రమైన వాక్య సిద్ధబాటు, గుంపుకు ఏమి అవసరమో అది బోధించునట్లు దేవుడు నడిపిస్తాడని నమ్మేది.

1978, ఫిబ్రవరి 9న నార్టన్ గారి మరణం తరువాత ఎలోయిస్ ఒంటరిగా తన పోరాటం సాగించింది. దేవుని ద్రాక్ష తోటలో నాకు ఇంకా కొంత పని ఉన్నదని నేను నమ్ముతున్నానని ఆమె దేవుని హస్తాన్ని పట్టుకొని ముందుకు నడిచింది. ఆమె తన వృద్ధాప్యంలో అసాధారణ వ్యాధితో బాధపడింది. అయినా ఆమె వీధులలో నడిచి వెళ్ళి అక్కడ ఉన్న ప్రతి ఒక్కరిని పలకరించేది. వ్యాధి ఆమె ఆత్మకు, చిరునవ్వుకు ఇబ్బంది కలిగించలేదు.

1991, మే 6న ఎలోయిస్ మరణించింది. ఆమె పౌలు వలె మంచి పోరాటము పోరాడినది. ఎప్పుడూ ధరించని, వాడబారని సౌందర్యవంతమైన నీతి కిరీటము ఆమె తలపై ఉంచబడి ఉంటుంది. హైఫీల్డ్ స్టెరెట్ దంపతుల నిస్వార్ధ సేవకు సాక్షి. ఉన్నత భావాలతో, చాలా సంవత్సరాలు చేసిన సేవ కోల్పోలేని వారసత్వంగా ఇంకా నేటికి వారి జ్ఞాపకార్ధంగా నిలిచే వున్నది.

('టేల్ ఆఫ్ ఎ లెజెండ్' స్టెరెట్ గారి జీవిత చరిత్ర తెలుగు అనువాదం ఆధారంగా వ్రాయబడింది)

– **రూత్ వినయ్**, రంగారెడ్డి జిల్లా


★★★★★★★★★

సెప్టెంబర్'20 పజిల్

## ప్రకటన గ్రంథములోని ఏడు సంఘాలు

**అడ్డం:**

1. దేవుడు వేటిని పరీక్షించువాడని సంఘములన్నియు తెల్సుకోవాలి? (కుడికి)
2. ఏమి పొందకపోతే దేవుడు త్వరగా వచ్చి తన నోటి ఖడ్గము చేత యుద్ధం చేస్తాడు?
3. దేవుని కుమారుని కన్ను దేనితో పోల్చబడింది? (ఎడమకు)
4. మనం ఎవరి చేత శోధింపబడతాం?
5. తాను ప్రవక్తిని అని చెప్పుకున్న స్త్రీ ఎవరు?
6. మనం ఎలాంటి స్వభావం కలిగి ఉన్నప్పుడు దేవుడు తన నోటి నుండి ఉమ్మివేయనుద్దేశించును?
7. దృషి కలుగునట్లు కనులకు వేసుకోనేది ఏమిటి?



**నిలువు:**

1. పెర్గెమ సంఘములో దేవుని కొరకు సాక్షిగా ఉండి, వారి మధ్య చంపబడినవారు? (క్రిందకు)
3. దేవుని కుమారుని పాదములు దేనితో పోల్చబడింది? (క్రిందకు)
5. పరలోకంలో దేవుని యొద్ద నుండి దిగివచ్చు నూతనమైన పట్టణం? (క్రిందకు)
8. జయించువానికి మరుగై ఉన్న ఆహారం ఏది (క్రిందకు)
9. అంతము వరకు దేవుని క్రియలు జాగ్రత్తగా చేయువానికి ఎవరి మీద అధికారం వస్తుంది? (పైకి)
10. అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పకొనువారు ఎవరు? (క్రిందకు)
11. ధనవృద్ధి కలిగి ఏమియు కొదువలేదని చెప్పకొనే సంఘం? (పైకి)

ఫోకస్



# నేరేడుచర్ల
## పురోగమించే నేల

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ సూర్యపేట జిల్లాకు నేరేడుచర్ల ఒక మునిసిపాలిటి ప్రాంతం. ఈ ప్రాంతంలో దాదాపు 3000 మంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారు.

ఈ పయనీరింగ్ ప్రాంతమైన నేరేడుచర్లలో పరిచర్య ఆరంభించబడునట్లు స్టాఫ్ మరియు అనేక మంది ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రాడ్యుయేట్స్ అడుగుపెట్టి అడుగుతూ ప్రార్థిస్తూ వచ్చారు. నల్గొండ పయనీరింగ్ టీమ్ వారు గత సంవత్సరం స్థానిక చర్చి సహకారంతో కొన్ని సువార్త కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అదే విధంగా మిర్యాలగూడ వారు అవుట్‌రీచ్ సెంటర్‌గా నేరేడుచర్ల పరిచర్య నిమిత్తం ప్రార్థిస్తూ పనిచేస్తున్నారు. ప్రస్తుతం కొంత మంది స్థానిక చర్చి విద్యార్థుల కాంటాక్ట్స్ కలవు. వీరి ద్వారా రానున్న రోజుల్లో ఈ పయనీరింగ్ ప్రాంతమైన నేరేడుచర్లలో ఇ.యు విశ్వాస విద్యార్థుల సమూహన్ని దేవుడు అనుగ్రహించునట్లు ప్రార్థిద్దాం.

| కళాశాలలు | జూనియర్ కళాశాలలు | డిగ్రీ కళాశాలలు | విద్యార్థులు | కాంటాక్ట్ విద్యార్థులు |
|---|---|---|---|---|
| 5 | 4 | 1 | 3000 (సుమారు) | 10 |




**బలాలు**

1. ఎక్కువ సంఖ్యలో ఇంటరు విద్యార్థులు కలరు.
2. స్థానిక సంఘ సహకారం

**బలహీనతలు**

1. విద్యార్థులు చుట్టు పట్ల గ్రామాలలో నుండి కళాశాలలకు రావడం.
2. స్థానిక విశ్వాస విద్యార్థుల కొరత
3. స్థానిక గ్రాడ్యుయేట్స్ కొరత



**ప్రార్థనాంశాలు**

1. దేవుడు నేరేడుచర్ల ప్రాంతంలో విద్యార్థి పరిచర్య మార్గలను తెరుచునట్లు ప్రార్థిద్దాం
2. చర్చి విద్యార్థుల ద్వారా ఇతర విద్యార్థులను చేరుకోవడం కోసం ప్రార్థిద్దాం
3. పయనీరింగ్ టీమ్ చక్కగా నేరేడుచర్ల పరిచర్యలో పనిచేయునట్లు ప్రార్థిద్దాం.
4. ఈ ప్రాంతంలో గల గ్రాడ్యుయేట్స్ కొరతను ప్రభువు తీర్చునట్లు ప్రార్థిద్దాం.
5. ఇ.యు విద్యార్థుల సమూహాన్ని దేవుడు త్వరలో అనుగ్రహించునట్లు ప్రార్థిద్దాం.

– **డి.సుధాకర్**, స్టాఫ్ కో–ఆర్డినేటర్,
సూర్యపేట



# Specialized Ministries

Greetings to you in the matchless name of our Lord and Saviour Jesus Christ of Nazareth. For many years the city of Hyderabad has become a strategic center for mission among students. Since 2015, we are praying and planning for a particular ministry set up which caters to the diverse needs of the students in the city. By God's immense grace and with the initiative of our UESI-TS Executive committee, on June 1st, 2020 we launched a wing called "Specialized ministry" which has scope to focus on the ministerial challenges in the city as well as in the state of Telangana. There are four ministerial branches under Specialized ministries. Premier institutes, Urban, Friends of International Students (FIS), Friends of Neighbors Cell (FNC). These ministries are unique and diverse in their function, apart from that there is no weightage or special reservation to look on.

Premier institutes deal with ministry participation among research centers, central universities, universities of national and state importance in the state of Telangana. P&E department has given five institutes to work on for the academic year as EC suggested. The institutes are Indian Institute of Technology – IIT (Sangareddy), Birla Institute of Technology and Science - BITS(Hyderabad), National Academy of Legal Studies and Research - NALSAR (Hyderabad), English and Foreign Languages University - EFLU (Hyderabad), Maulana Azad National Urdu University – MANUU (Urdu university, Rangareddy).

FIS associates with the ministry among international students who study in Hyderabad, Rangareddy, Warangal districts. There is an approximate



number of 10,000 students from 80-100 nations studying in Telangana. We seldom speak about going oversees for Missions but God has brought the mission field to our doorstep. Reaching the nations in this nation.

Urban works on the English speaking city students, Non-Telugu speaking students in various universities and institutes, and also on the city-bred. The major focus is on the Central Telangana region, however, because of technology and media explosion the towns like Nizamabad, Warangal, etc.., become urban cultured.

FNC-Neighbor's cell focuses on evangelism and discipleship among the students and graduates from the Muslim community. Telangana has more population of Neighbors to reach out in Universities like Urdu University, Osmania University, etc.., The focus is more on Central Telangana nevertheless there are ministry possibilities in areas like Nizamabad, Mahabubnagar, etc.,

Four teams, consisting of staff and graduates working for the four branches of the specialized ministries. Predominantly the teams are from the Central Telangana region and Warangal where the scope of ministry is more.

## Our teams for the various wings

### Premier institutes

1. Bro. Chris – HCU, Rangareddy
2. Bro. Prabhakar (Staff) – IIT, Sangareddy
3. Bro. Rajesh (Staff) – NIT, Warangal

### Neighbors

1. Bro. Eswar – BHEL, Rangareddy
2. Bro. Ramarao – IDPL, Hyderabad
3. Bro. Irfan – Ameerpet, Hyderabad
4. Sis. Kranthi – Kukatpally, Rangareddy

**FIS**

1. Bro. Prakash – Vanasthalipuram, Hyderabad
2. Bro. Arun – HCU, Rangareddy
3. Bro. Rajkumar (Staff) – Dilshuknagar, Hyderabad
4. Sis. Olayinka - Ibrahimpatnam (student from Nigeria)
5. Bro. Daniel - NIT, Warangal

**Urban**

1. Bro. Sridhar – Kukatpally, Rangareddy
2. Bro. Andrew – HCU, Rangareddy
3. Bro. Sandeep Medikonda, Hyderabad
4. Bro. Sunny – Tarnaka, Hyderabad
5. .Bro.Ashish – HCU, Rangareddy
6. Sis.Catherine – EFLU, Hyderabad
7. Bro.Joel – Vanasthalipuram, Hyderabad

## Working model

Like any other Department or Cell, this cell also involves in research, equipping, and enablement. Individual EUs and EGFs have to conduct Bible Studies and the Cell gives required training, support, providing resource persons, if needed, and so on…

Let us take an example of the premier institute IIIT in HCU Zone, which is not yet reached.

**1. Identify the need to reach:** Either HCU or the Specialized ministries cell can identify that there is a need to start Bible Study in this institution. If the cell identifies the need to reach, then they will inform the HCU EU committee that the institute is to be reached. If HCU identifies, they can contact the cell for their help. The cell can suggest HCU EU, the best practices from other places on how to start the pioneering work, and initiate.

**2. Start a Bible Study:** HCU EU can assign a small team of people to form their EU/EGF to reach the institution. In case, if there are not enough people, they can even nominate 1 or 2 people from EU/EGF and ask the cell members and staff to join the team and work as a single team. However, we should note that the work of this team is being owned by HCU EU. At least one of the team members must be a member/invitee of the HCU EU committee to work as a bridge. He can even be designated as “Premier Institutions Ministry In-charge” in the EU committee. This initial work can involve (a) providing orientation to the team, (b) planning and conducting pre-evangelistic meets, (c) conducting evangelistic efforts (d) starting a bible study cell. To reiterate, all these programs should be planned by the HCU EU committee or the above team, which is working under the HCU EU committee.

**3. Continue Bible Study and Grow:** HCU EU should continue this work just like any other bible study in their area. If required, they will request the cell to provide resource persons to take the bible study from time to time. DIscipling of the students attending this bible study is the responsibility of the HCU EU. 1:3s are to be planned for these students also by the HCU EU. As this study continues and grows, more disciples and leaders are formed, who can become resources to strengthen and expand the ministry.

**4. Training:** The cell can conduct state-level training programs, consultations, etc.., with the permission of EC. It can also help District or Regional committees to conduct district/regional programs by providing the plan, resource persons, and other support.

Let us take a second example. If the cell finds that there is a need to start a bible study for Urban students in the Sanath Nagar area, the process will be the same as above. The cell will first contact Sanath Nagar EU. Sanath Nagar EU will form a team to start the study. The EU can request a couple of members from the urban team also to be part, as per need. But one member of this team has to be part of the Sanath Nagar EU committee. The team can start and continue bible studies under the supervision of Sanath Nagar EU. 1:3s are to be planned for the students attending this study by Sanath Nagar EU. The students are to be invited to all the relevant Sanath Nagar EU programs. The urban team can conduct EC or DT in collaboration with the Divisional or District committee, as per the need. The camps are to be planned by the Divisional or District committee primarily or they can delegate it to the Urban team. In case of delegation, the Divisional/District committee can form a camp committee and one member from the Divisional/ District committee must be a member of the camp committee. The camp committee will conduct the required camp.

## Specialized ministries have a strategy

1. Pray – Pray with the teams for the ministry concerns.
2. Aware – Bringing awareness in the constituency about the need for the ministry and the challenges.
3. Train – Equip the teams for the needs of the ministry with training, providing a route map.
4. Network – Work with the local zones, churches, and like-minded organizations for holistic growth.
5. Involve – Similar to EU/EGF we involve in Evangelism and discipleship.

We are at the very initial stage and are working hard to foresee the working model of the specialized ministries but with more time and effort. We see a bright future and we hope to reach the cream of the society.

## Praise

1. Premier institutes orientation/awareness on July 19th
2. Friendship day for foreign students on Aug 2nd and fellowship meet for South Sudan, Nigeria, Kenya students on Sep 3rd

3. Neighbors orientation on Aug 30th
4. Regular prayer meets of the Neighbours cell and ministry planning
5. Planned regular bible studies for EFLU, MANUU (Urdu University), BITS, NALSAR, IIT, and inaugural of BBS on Sep 5th.
6. Regular Urban bible studies at Kompally, Tarnaka.
7. Regular seekers bible study for foreign students on every Thursday.

### Prayer

1. We may conduct Pre-evangelistic meet for Premier institutes
2. For regular bible studies for the five institutes – EFLU, MANUU, IIT, BITS, NALSAR.
3. Upcoming (Sep 10th) pre-evangelistic meets for Foreign students like Career building, Skill development, etc.., these are recurring events until we form a nucleus.
4. Equipping and training the existing teams in reaching out to Neighbours.
5. Planning an Evangelistic meet for Urban students.
6. For effective functioning of the four teams in the specialized ministries.

**For more details please contact**

1. Mr. Sudhir, State Secretary – 9849029246
2. Dr. Dayakar, Secretary, Specialized ministries – 9985520318
3. Mr. Sandeep, Staff in-charge - 9052050030

* * * * * * *

## కోశాధికారి కలం నుండి.....



## యు.ఇ.యస్.ఐ - టి.యస్ బడ్జెట్ 2020 - 21

"నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1 కొరింథీ 16:2).

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభుక్రీస్తు నామములో శుభములు.

కోవిడ్-19 మహమ్మారి నుండి గొప్ప దేవుడు మనలందరిని కాపాడుతూ, మన అవసరాలను తీరుస్తూ, మనలను పోషిస్తున్న విధానమును బట్టి ఆయనను ఎంతగానో స్తుతిస్తున్నాను.

దేవుని మహా కృపను బట్టి **ఏజియమ్ఆర్-20** మరియు **కౌన్సిల్-20** చాల బాగా జరిగినాయి. ప్రార్థించిన అందరికి వందనములు. అందులో రిపోర్ట్ చేసిన కొన్ని ముఖ్యాంశాలను మీ ముందుకు తీసుకొస్తున్నాను.

1. దేవుని దయ వలన గడిచిన ఆర్థిక సంవత్సరమును మిగులుతో ముగించాం.
2. సభ్యుల ప్రార్థన మరియు త్యాగపూరిత సహకారం వలన **ట్రైకాన్-20** ని మిగులుతో ముగించగలిగాం.
3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ దశ నిర్మాణపు పనులు చాల వరకు పూర్తిచేసాం.
4. విద్యార్థులకు దేవుని పరిచర్యకు ఇవ్వడం మీద మంచి అవగాహన వస్తుంది.
5. చాల ఇజియఫ్‌లు వారి లోకల్ అకౌంట్స్‌ని **జీరో** చేసి స్టేట్‌కు పంపిస్తున్నారు.
6. ఊహించని విధంగా కోవిడ్-19 కాలంలో సహాయంగా రూ.10 లక్షలు ఇవ్వగలిగాం.

**సవాళ్లు**

1. కోవిడ్-19 మహమ్మారి వలన చాల మంది సభ్యులు సగం జీతాలు పొందుతున్నారు, ఉద్యోగాలు పోతున్నాయి, క్రొత్త ఉద్యోగాలు చాల తక్కువ ఉన్నాయి.
2. అన్ని ఇ.యులు, ఇ.జి.యఫ్‌లు ప్రతి నెల స్టేట్ ఆఫీస్‌కు పంపించడం మరియు అకౌంట్ బుక్స్ చక్కగా మెయింటైన్ చేయడం.
3. ఇ.యు కాంట్రిబ్యూషన్ ఇంకా 2% మాత్రమే ఉన్నది కాబట్టి దీనిని మెరుగు పరచుకోవడం.
4. స్టడీ సెంటర్ నిర్మాణపు పనులు పూర్తి చేసుకోవడం.
5. పబ్లికేషన్ ట్రస్ట్‌కు సంబంధించిన విషయాలలో ఇంకా ముందుకు వెళ్ళడం, సభ్యులకు ఎక్కువ బుక్స్ అందుబాటులోకి తేవడం.

ప్రస్తుతం ఉన్న ఆర్థిక అననుకూల పరిస్థితులను బట్టి కొన్ని ఖర్చులను తగ్గించుకుంటూ మునుపటి సంవత్సర బడ్జెట్‌తోనే అంటే నెలకు రూ.7,70,000 తోనే రానున్న సంవత్సరము 2020-21 కూడా ముందుకు వెళ్ళవలసినదిగా కౌన్సిల్ కోరడమైనది. ప్రభు చిత్తమైతే మన స్టేట్ ఆఫీస్ ఈ డిసెంబర్ నాటికి స్టడీ సెంటర్ ప్రాంగణములోనికి తరలించడం జరుగుతుంది. తద్వారా దాదాపుగా నెలకి రూ.15,000 ఖర్చు తగ్గుతుంది. దీనికి సంబంధించిన నిర్మాణపు పనులు వేగముగా జరుగుచున్నవి కనుక కావలిసిన రూ. 3,00,000 గురించి ప్రార్థన చేయగలరు. అదే విధంగా ట్రాన్స్ఫార్మర్ పెట్టడానికి అవసరమైన రూ.1,50,000 గురించి కూడా ప్రార్థించగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగాం.
2. కోవిడ్-19 మహమ్మారి సోకిన మన సభ్యులను అనేకమందిని దేవుడు స్వస్థపరిచినందుకు

**ప్రార్థించండి**

1. ప్రతి నెల బడ్జెట్ రూ.7.7 లక్షల కొరకు
2. కోవిడ్-19 వైరస్ తొందరగా కట్టడి చేయబడులాగున
3. స్టడీ సెంటర్ రెండవ మరియు మూడవ నిర్మాణపు పనులు మరియు కావలసిన వనరుల కొరకు

ప్రశ్న: యు.ఇ.యస్.ఐ-టి.యస్ 2020-21 వార్షిక బడ్జెట్ ఎంత శాతము పెరిగింది?
జవాబు: ప్రస్తుత పరిస్థితులను బట్టి మన వార్షిక బడ్జెట్ రూ. 7,70,000 అంటే 0% పెరిగింది.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
డి.అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Aug-20 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 4,67,645.00 | Field Staff Salaries | 4,37,137.29 |
| Staff Support | 62,000.00 | Office Staff Salaries | 81,666.43 |
| UESI | 1,75,100.00 | Office Rent | 13,000.00 |
| Deficit | 84,352.70 | Staff Health Insurance (Phase - 2) | 15,917.00 |
| | | Missionary Upholders Trust | 12,500.00 |
| | | Repairs & Maintenance | 9,776.98 |
| | | UESI | 2,00,100.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **7,89,097.70** | **Total** | **7,89,097.70** |

# ఏమివ్వగలనయ్యా నీ ప్రేమకు

దాచబడినది దోచబడి – పాపమనే గాయాలతో పడియున్న నాపై
చూపావు నీ కనికరమును – కట్టావు నా గాయాలను
విలువలేని నాకై – చెల్లించావు నీ ప్రాణమునే వెలగ
ఏమి ఇవ్వగలనయ్యా నీ ప్రేమకై

కోరాను లోక స్నేహమును – విడిచాను తండ్రి ప్రేమను
జీవించాను ఇష్టానికై – చెల్లించాను జీవితాన్ని మూల్యంగా
తెరువబడే నా మనోనేత్రము – తరలితిని నా తండ్రి ప్రేమకై
స్వాగతించెను నా తండ్రి చేతులు – ఒప్పుకుంటిని నా పాపాన్ని
ఎంచబడితిని కుమారునిగా – పొందితిని తండ్రి ప్రేమను
ఏమి ఇవ్వగలనయ్యా నీ ప్రేమకై

అందాన్ని నమ్ముకొని – ఆశ్రయించాను పాపాన్ని
పొందితిని ఆస్తిని – పోగొట్టుకుంటిని విలువను
కూడబెట్టితిని పాపాన్ని – మిగిలినది కన్నీరు
చేరితిని నీ పాదముల చెంతకు – కుమ్మరించాను నా హృదయమును
ఇచ్చావు విలువను – పొందాను నీ ప్రేమను
ఏమి ఇవ్వగలనయ్యా నీ ప్రేమకై

ఉన్నాను పొట్టిగా – కూడబెట్టాను ఎత్తుగా
ఆశ్రయించాను ఆస్తిని – పొగొట్టుకుంటిని ప్రేమను
చూచావు నన్ను – ఎంచావు నీ రక్షణకు పాత్రునిగా
ఏమి ఇవ్వగలనయ్యా నీ ప్రేమకై
విరిగినలిగిన నా హృదయం తప్ప

– ఎ.అమర్, విద్యానగర్ జోన్

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.